నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

ఉక్రెయిన్‌లో జీవాయుధ దాడికి రష్యా పన్నాగం : అమెరికా

న్యూఢిల్లీ, మార్చి 10: ఉక్రెయిన్ లో అమెరికా రహస్యంగా జీవాయుధాల అభివృద్ధి కార్యక్రమం చేపడుతోందని రష్యా తీవ్ర ఆరోపణలు చేయడం తెలిసిందే. దీనిపై అమెరికా ఘాటుగా స్పందించింది. ఉక్రెయిన్ లో తాము ఎలాంటి జీవాయుధాల అభివృద్ధి కార్యక్రమం చేపట్టడంలేదని స్పష్టం చేసింది. రష్యా వ్యాఖ్యలు చూస్తుంటే, త్వరలోనే ఉక్రెయిన్ లో జీవాయుధాలను ప్రయోగించే అవకాశం ఉందన్న విషయం స్పష్టమవుతోందని అనుమానం వ్యక్తం చేసింది. తాజా ఆరోపణలే రష్యా ఎత్తుగడలకు సంకేతాలు అని పేర్కొంది.క్రెమ్లిన్ అధినాయకత్వం ఉద్దేశపూర్వకంగానే ఇలాంటి అబద్ధాలను ప్రచారం చేస్తోందని అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి నెడ్ ప్రైస్ అన్నారు. ఉక్రెయిన్ లో భయానక దాడులకు దిగేముందు తన చర్యలను సమర్థించుకోవడానికి అమెరికాపై ఇటువంటి తప్పుడు ఆరోపణలు చేస్తోందని నెడ్ ప్రైస్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వైట్ హౌస్ మీడియా కార్యదర్శి జెన్ సాకీ కూడా ఇదేరకమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రష్యా చేస్తున్న ఆరోపణలు అసంబద్ధమైనవని, చైనా అధికారులు కూడా ఇలాంటి కుట్ర సిద్ధాంతాలనే వినిపిస్తుండడం గమనించాలని పేర్కొన్నారు. రష్యా నోట జీవాయుధాల మాట వినిపించిన నేపథ్యంలో, ఉక్రెయిన్ లో ఆ మేరకు జీవాయుధాలు, రసాయన ఆయుధాలు ప్రయోగించే అవకాశాలు కనిపిస్తున్నాయని, అన్ని దేశాలు రష్యాపై ఓ కన్నేసి ఉంచాలని జెన్ సాకీ పిలుపునిచ్చారు.

హైదరాబాద్ శుక్రవారం 11-3-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :28 సంచిక: 183 పేజీలు: 4 వెల: రూ.1/-

ఇది కొలువుల జాతర కాదు.. కొలువుల కుంభమేళా

మూసీ సుందరీకరణకు కట్టుబడి ఉన్నాం : మంత్రి కేటీఆర్

హైదరాబాద్, మార్చి 10: ఒకేసారి 80,039 ఉద్యోగాల భర్తీకి ప్రకటన చేసిన సందర్భంగా యావత్ తెలంగాణ యువత తరపున సీఎం కేసీఆర్‌కు పాదాభివందనం చేస్తున్నానని మంత్రి కేటీఆర్ ప్రకటించారు. శాసనసభలో పద్దులపై చర్చ సందర్భంగా మంత్రి కేటీఆర్ ప్రసంగించారు. ఇది కొలువుల జాతర కాదు.. కొలువుల కుంభమేళా అని పేర్కొన్నారు. శాసనసభలో సభా నాయకుడిగా సీఎం అధికారికంగా ప్రకటించారు. ఉత్కంఠతో చూసిన ఉద్యోగ అభ్యర్థులు సంబురాలు చేసుకున్నారు. విద్యార్థులు, ఉద్యోగ అభ్యర్థులు చదువులో మునిగిపోయారు. ప్రధాన పార్టీలకు చెందిన ఓ ఇద్దరు నాయకులు సీఎం ప్రకటన నమ్మం అని స్టేట్‌మెంట్ చేశారు. కేసీఆర్ ప్రకటన నమ్ముతాం అనే వారు చదువుల్లో నిమగ్నమయ్యారు. నమ్మం అనే వారు మోదీ ఇస్తామన్న 2 కోట్ల ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని మంత్రి కేటీఆర్ సూచించారు.

మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం అని కేటీఆర్ స్పష్టం చేశారు. బీజేపీ నేతల మాటలు కోట్లలో ఉంటాయి.. పనులేమో పకోడిలా ఉంటాయి. నరం లేని నాలుక కదా ఇష్టమొచ్చినట్లు చెప్తారు. రెండు పారిశ్రామిక సమూహాలను నిమ్జ్‌గా గుర్తించింది. ఒకటి జహీరాబాద్, రెండో హైదరాబాద్ ఫార్మా సిటీలను నిమ్జ్‌గా గుర్తించారు. దీనికి బ్రహ్మాండమైన మద్దతు వచ్చి, వేల కోట్ల నిధులు వస్తాయని, కోట్ల ఉపాధి అవకాశాలు వస్తాయని ఆశించాం. 2016లో జహీరాబాద్ నిమ్జ్‌కు గుర్తింపు ఇచ్చింది. ఆరేండ్లలో కేవలం రూ. 3 కోట్లు మాత్రమే ఇచ్చింది. ఫార్మా సిటీకి నిమ్జ్ అని పేరు పెట్టి 2017లో జీవో ఇచ్చింది. ఈ ఐదేండ్లలో రూ. 5 కోట్లు మాత్రమే ఇచ్చింది. ఇంతకంటే సిగ్గుచేటు ఉంటుందా? అని అడుగుతున్నాను.

కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలి..

కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి, పిల్లలకు భోజన సదుపాయాలు కల్పిస్తామని పలువురు టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ వేదికగా తెలిపారు. ప్రభుత్వ ప్రకటన మీద విశ్వాసం ఉంటే, యువత మీద ప్రేమ ఉంటే.. ప్రతి నియోజకవర్గంలో కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. దీనికి కావాల్సిన మౌలిక సదుపాయాలను ప్రభుత్వమే కల్పిస్తుందన్నారు. భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు కూడా ఈ విషయంలో చొరవ చూపాలని కేటీఆర్ సూచించారు. టీ శాట్ ద్వారా పోటీ పరీక్షలకు కోచింగ్ ఇస్తున్నాం. మాటలతో ఎద్దేవా చేయడం మంచిది కాదు. ప్రభుత్వ రంగంలో లక్ష ఉద్యోగాలు వస్తాయని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పాం. గత టర్మ్‌లో లక్షా 32 వేల పైచిలుకు ఉద్యోగాలు భర్తీ చేశాం. నిన్నటి ప్రకటనతో ఆ సంఖ్య 2 లక్షల 47 వేలకు చేరువైంది. నినాదాలు ఇవ్వకుండా.. అభివృద్ధి, సంక్షేమమే ఎజెండాగా ముందుకు వెళ్తున్నామని కేటీఆర్ చెప్పారు.

మూసీ సుందరీకరణకు కట్టుబడి ఉన్నాం : మంత్రి కేటీఆర్

మూసీ నది అభివృద్ధి, సుందరీకరణ కోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా మూసీ నది పరివాహక ప్రాంత అభివృద్ధి పథకం కింద చేపట్టిన పనులపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి కేటీఆర్ సమాధానం ఇచ్చారు.

మూసీ సుందరీకరణకు కట్టుబడి ఉన్నామని తేల్చిచెప్పారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో 2014, 2015 సంవత్సరాల్లో రెండు మూడు సందర్భాల్లో ప్రఖ్యాత ఆర్కిటెక్ట్ హఫీజ్ కాంట్రాక్టర్ తో సమావేశం నిర్వహించారు. శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్లాన్ చేశామన్నారు. హైదరాబాద్‌లో మేజర్ నాలాలు 54 ఉన్నాయి. 94 శాతం సీవరేజ్ మూసీలోకి వస్తుందన్నారు. మూసీ అంటేనే మురికి కూపం గుర్తులాగా మిగిలిపోయింది. కానీ టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక మూసీ అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.మూసీ నది కాలుష్యాన్ని తొలగించి, రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేసేందుకు, సమగ్ర ప్రణాళికను సంసిద్ధం చేసి అమలు చేసేందుకు ఒక నోడల్ ఏజెన్సీగా పని చేయడానికి మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి కార్పొరేషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. నాగోల్, చాదర్ ఘాట్, ముస్లింజంగ్ బ్రిడ్జి వద్ద మూసీ అంచులపై వాక్ వేలతో పాటు, సుందరీకరణ పనులు చేపట్టామన్నారు. మూసీలో తేలియాడే చెత్తను తొలగించేందుకు పది ప్రదేశాల్లో ఫ్లోటింగ్ ట్రాష్ బారియర్స్‌ను ఏర్పాటు చేశామని చెప్పారు. దోమల బెడదను, దుర్వాసనను అరికట్టేందుకు హైడ్రాలిక్ ఎక్స్‌కవేటర్లు, పొగ చల్లడం వంటి కార్యక్రమాలు చేపట్టామని కేటీఆర్ తెలిపారు.

'పల్లె ప్రగతి' డైరీని ఆవిష్కరించిన మంత్రులు హరీశ్ రావు, ఎర్రబెల్లి

హైదరాబాద్, మార్చి 10: రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖల ఉద్యోగులు, అధికారులు రూపొందించిన పల్లె ప్రగతి- 2022 డైరీని మంత్రులు మంత్రి హరీశ్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావుల శాసన మండలి ఆవరణలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. గ్రామీణాభివృద్ధిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాత్ర అభినందనీయమన్నారు. ఈ రోజు పల్లెలు పచ్చగా ఉన్నాయంటే ఈ శాఖల అధికారులే కారణమన్నారు.ప్రభుత్వ పథకాలను పకడ్బందీగా అమలు చేయడం వల్లే కేంద్ర అవార్డులు, రివార్డులు వస్తున్నాయన్నారు.అంతేగాక మన తెలంగాణ పల్లెలు దేశానికే ఆదర్శంగా, తలమానికంగా నిలవడానికి కారణం కూడా అధికారులేనని మంత్రులు తెలిపారు. ప్రత్యేకించి పల్లె ప్రగతి కార్యాక్రమాన్ని అత్యంత నిబద్ధతో అమలు చేశారన్నారు. మంచి ఫలితాలు వస్తున్నాయని, కరోనా వంటి భయంకర వ్యాధులను సైతం ఎదుర్కోగలిగే స్థాయిలో పారిశుద్ధ్య పనులు చేపట్టారన్నారు.

అంతేగాక పల్లె ప్రగతి పేరుతో డైరీని తేవడం, అందులో నర్సరీలు, డంపింగ్ యార్డులు, వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృ వనాలు, బృహత్ ప్రకృతి వనాలకు సంబంధించిన ఫొటోలు ఏర్చి కూర్చారని, ఇది వారి నిబద్ధతకున నిదర్శనమన్నారు. కార్యక్రమంలో ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కమిషనర్ ఎ.శరత్, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం : ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

హైదరాబాద్, మార్చి 10: పేద, మధ్య తరగతి ప్రజలకు ఆపత్కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి వరంలా మారిందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. గురువారం గోల్కొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను ఆయన అందజేశారు.

అంబర్‌పేట ఆంధ్రకాలనీకి చెందిన విజయ్‌కుమార్‌కు రూ.3లక్షలు, నారాయణగూడ శివాజీనగర్‌కు చెందిన టి.నిర్మలకు రూ.1లక్షా 50వేలు, బాగ్‌అంబర్‌పేట తురాబ్‌నగర్‌కు చెందిన ప్రసూనకు రూ.రూ.1లక్ష, అదే ప్రాంతానికి చెందిన నాగార్జునకు రూ.26 వేలు, తిలక్‌నగర్‌కు చెందిన లావణ్యకు రూ. 20వేలు మొత్తం రూ.5లక్షల 96వేల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యానికి గురై పలు దవాఖానాల్లో చికిత్స పొందుతున్న అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సాయం అందజేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

చరిత్రలో నేటినిజం

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

తం॥ లోకాన్ - జోతల సంతుచు -
పిలాన్ - పంజాబు నేత నేతాన్ - ఆనపై
భక్తిని సంపేటింతున్
ప్రతిన నేగాంచెద సమరోంధుల సింహున్

(మార్చి 11 పంజాబునేత అమరీందర్ సింగ్ పుట్టిన రోజు...

-రాధశ్రీ
సెల్: 9494481210

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

నాగార్జునసాగర్ జలాశయం వద్ద మృతదేహం

నల్గొండ, మార్చి 10:: జిల్లాలో నాగార్జునసాగర్ జలాశయం వద్ద దారుణ ఘటన వెలుగుచూసింది. జలాశయంలో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమయింది. మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులు సమాచారం అందించారు. స్థానికుల సమచాం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

జాతీయ పార్టీగా గుర్తింపు పొందే దిశగా ఆమ్ ఆద్మీ పార్టీ

న్యూఢిల్లీ, మార్చి 10: పంజాబ్ శాసన సభ ఎన్నికల్లో గెలుపుతో జాతీయ పార్టీగా గుర్తింపు పొందే దిశగా ఆమ్ ఆద్మీ పార్టీ పయనిస్తోంది. జాతీయ పార్టీగా గుర్తింపు పొందాలంటే, లోక్‌సభ లేదా రాష్ట్ర శాసన సభల ఎన్నికల్లో కనీసం నాలుగు రాష్ట్రాల్లో పోలైన, చెల్లుబాటైన ఓట్లలో కనీసం 6 శాతం ఓట్లను పొందాలి. అంతేకాకుండా ఏదైనా రాష్ట్రంలో కనీసం నాలుగు శాసన సభ స్థానాల్లో లేదా లోక్‌సభ నియోజకవర్గాల్లో గెలవాలి.

గత ఢిల్లీ శాసన సభ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీకి 54 శాతం ఓట్లు లభించాయి. పంజాబ్‌లో 42 శాతం ఓట్లు, గోవాలో 6.77 శాతం సంపాదించింది. ఉత్తరాఖండ్‌లో 3.4 శాతం ఓట్లు, ఉత్తర ప్రదేశ్‌లో 0.3 శాతం ఓట్లు లభించాయి. ఈ పార్టీకి కేవలం ఒక లోక్‌సభ సభ్యుడు భగవంత్ మాన్ ఉన్నారు.

ఈ ఏడాది డిసెంబరులో గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో శాసన సభ ఎన్నికలు జరుగుతాయి. ఈ ఎన్నికల్లో పోటీ చేసి, సత్ఫలితాలు సాధిస్తే, ఆమ్ ఆద్మీ పార్టీకి జాతీయ పార్టీగా గుర్తింపు పొందే అవకాశం దక్కవచ్చు. లోక్‌సభలో రెండు శాతం స్థానాలను, కనీసం మూడు రాష్ట్రాల నుంచి గెలుచుకున్న పార్టీకి జాతీయ పార్టీగా గుర్తింపు లభిస్తుంది.

ప్రస్తుతం మన దేశంలో జాతీయ పార్టీలు : కాంగ్రెస్, బీజేపీ, టీఎంసీ, సీపీఎం, సీపీఐ, బీఎస్‌పీ, ఎన్‌సీపీ.

మాజీ సీఎంలు, టాప్ లీడర్లను ఊడ్చేసిన 'చీపురు'

న్యూఢిల్లీ, మార్చి 10:పంజాబ్‌లో ఆమ్‌ఆద్మీ సృష్టించిన ప్రభంజనం అంతా ఇంతా కాదు.. రాజకీయా దిగ్గజాలు జాడా లేకుండా పోయారు. వారందర్నీ ఆప్ అభ్యర్థులు చిత్తుచిత్తుగా ఓడించేశారు. పంజాబ్ సీఎం చెన్నీ, డిప్యూటీ సీఎం ఓపీ సోనీ, పీసీసీ అధ్యక్షుడు సిద్దూ, శిరోమణి అకాలీదళ్ అధ్యక్షుడు సుఖ్‌బీర్ బాదల్, మాజీ సీఎం, సుఖ్‌బీర్ తండ్రి ప్రకాశ్ సింగ్ బాదల్, మాజీ సీఎం కెప్టెన్ అమరీందర్ సింగ్? వీరందరూ ఓడిపోయారు. వీరందరికీ ప్రజలు ఝలక్ ఇచ్చారు.

అంతర్గత కలహాల కారణంగా కెప్టెన్ అమరీందర్ సింగ్ కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పేశారు. దీంతో అధిష్ఠానం చెన్నీని సీఎం పీఠంపై కూర్చోబెట్టింది. రాజకీయ వాతావరణం కారణంగా చెన్నీని ఈ సారి రెండు స్థానాల నుంచి బరిలోకి దిగాలని ఆదేశించింది. భదౌడా, చమకౌర్ సాహిబ్ నుంచి ఆయన బరిలోకి దిగారు. రెండు చోట్లా ఓడిపోయారు. ఆప్ అభ్యర్థులు ఈయన్ను ఓడించారు.

అమృత్ సర్ ఈస్ట్ నుంచి ఈయన బరిలోకి దిగారు. ఆప్ అభ్యర్థి చేతిలో ఓటమి పాలయ్యారు. అజయ్ గుప్తా అనే ఆప్ అభ్యర్థి సిద్దూను ఓడించారు. పీసీసీ పదవిలో కొనసాగుతారా? లేదా? అన్నది సందిగ్ధంలో పడింది.

పంజాబ్ డిప్యూటీ సీఎంగా కొనసాగుతున్నారు. అమృత్ సర్ మధ్య ప్రాంతం నుంచి బరిలోకి దిగారు. ఆప్ అభ్యర్థి అజయ్ గుప్తా చేతిలో ఓడిపోయారు.

చాలా కాలం పాటు సీఎంగా కొనసాగారు. అంతర్గత కలహాల కారణంగా అమరీందర్ సింగ్ కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పేశారు. ఎన్నికలకు కొద్ది రోజుల ముందు ఆయన సొంతంగా ఓ పార్టీ పెట్టుకున్నారు. అయితే ఎన్నికల్లో పాటియాలా నుంచి బరిలోకి దిగారు. ఆప్ అభ్యర్థి అజీత్ సింగ్ కోహ్లీ చేతిలో అమరీందర్ ఓడిపోయారు.

శిరోమణీ అకాలీదళ్ అధ్యక్షుడిగా ఉన్నారు. ఈయన కూడా ఎన్నికల్లో ఓడిపోయారు. జలాలాబాద్ నుంచి బరిలోకి దిగారు. ఆప్ అభ్యర్థి జగదీప్ కంబోజీ చేతిలో ఓడిపోయారు.

మాజీ ముఖ్యమంత్రి. శిరోమణి అకాలీదళ్ అగ్రనేత. ప్రస్తుతం 93 సంవత్సరాలు. అయినా లంబీ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగారు. ఆప్ అభ్యర్థి గుర్మీత్ సింగ్ ఖుదియాన్ చేతిలో ఓడిపోయారు.

ఉక్రెయిన్‌కు ఈయూ సభ్యత్వం.. ఇప్పుడప్పుడే కుదరదు: ఫ్రాన్స్ మంత్రి

న్యూఢిల్లీ, మార్చి 10:రష్యా సైనిక చర్యలతో అల్లకల్లోలంగా మారిన ఉక్రెయిన్.. తమకు యూరోపియన్ యూనియన్ (ఈయూ)లో సభ్యత్వం ఇవ్వాలని చాలా రోజులుగా కోరుతోంది. తమకు మద్దతుగా నిలవాలని, ఫాస్ట్ ట్రాక్ పద్ధతిలో తమకు ఈయూ సభ్యత్వం ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది. అయితే ఈ విషయంలో తొందర పడకూడదని ఈయూ భావిస్తోంది.

తాజాగా ఫ్రాన్స్ యూరోపియన్ అఫైర్స్ మంత్రి క్లీమెట్ బ్యూన్ ఈ విషయంపై స్పందించారు. ఉక్రెయిన్ సంక్షోభం గురించి చర్చించేందుకు ఈయూ నేతలు ఫ్రాన్స్‌లో కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉక్రెయిన్‌కు ఈయూ సభ్యత్వం ఇవ్వడానికి సమయం పడుతుందని బ్యూన్ అన్నారు. ఈయూలో ఉక్రెయిన్‌కు ఫాస్ట్ ట్రాక్ సభ్యత్వం ఇవ్వాలనే విషయంపై ప్రపంచ వ్యాప్తంగా తీవ్రమైన చర్చ జరుగుతోంది.

ఉక్రెయిన్‌పై సైనిక చర్యలు చేసిన రష్యాపై ఈయూ దేశాలు ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. దశలవారీగా రష్యన్ చమురు, గ్యాస్, బొగ్గు కొనుగోళ్లను నిలిపివేయాలని ఈయూ నిర్ణయించింది. ఉక్రెయిన్‌పై రష్యా చర్యల నేపథ్యంలో వారిపై ఎంత తక్కువ ఆధారపడితే అంత మంచిదనే ఉద్దేశ్యంతోనే ఈ ఆంక్షలు విధిస్తున్నట్లు ఈయూ ప్రతిపాదించింది. అయితే ఉక్రెయిన్‌కు ఈయూ సభ్యత్వం ఇచ్చే విషయంలో ఫాస్ట్ ట్రాక్ విధానాన్ని అనుసరించడం మాత్రం జరిగేలా లేదు.

పంజాబ్ సీఎం పీఠంపై ఆమ్‌ఆద్మీ

న్యూఢిల్లీ, మార్చి 10:పంజాబ్‌లో ఆమ్‌ఆద్మీ స్పష్టమైన ఆధిక్యంతో దూసుకెళ్తోంది. ప్రతిపక్షాలను చీపురుతో ఊడ్చిపారేస్తోంది. ప్రతిపక్షాలు ఆప్ దరిదాపుల్లో కూడా కనిపించడం లేదు. ఆప్ అధ్యక్షుడు, సీఎం కేజ్రీవాల్ ముందు నుంచి కూడా పంజాబ్‌లో ఓ పద్ధతి ప్రకారం ముందుకు వెళ్తూ ఉన్నారు. సీఎం అభ్యర్థి విషయంలోనూ ఒంటెత్తు పోకడలకు పోకుండా, ప్రజలు నిర్ణయించిన వారే సీఎం అభ్యర్థి అంటూ తేల్చి చెప్పారు. చివరికి ప్రజలు భగవంత్ మాన్ వైపే మొగ్గు చూపారు. కేజ్రీవాల్ కూడా ఆయన్నే సీఎం అభ్యర్థిగా ప్రకటించారు. ధూరీ నియోజకవర్గం నుంచి భగవంత్ మాన్ గెలుపొందారు కూడా. ఆయన ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి దల్బీర్ సింగ్‌పై గెలుపొందారు.

భగవంత్ మాన్.. అద్భుతమైన కమెడియన్‌గా ప్రజల్లో గుర్తింపు పొందారు. ఆ తర్వాత ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి, ఆప్‌లో చేరారు. రెండు సార్లు ఎంపీగా గెలుపొందారు. ఆయన్న పంజాబ్‌లో జుగ్నూ అంటూ ముద్దుగా పిలుచుకుంటారు. టీవీ షోల్లో కూడా పాల్గొన్నారు. 1973, అక్టోబర్ 17న ఆయన సంగరూర్ జిల్లాలో జన్మించారు.

ఇంటర్మీడియట్ మాత్రమే చదువుకున్నారు. 1992 లో బీకాం చేయడానికి ఈయన ఉదమ్ సింగ్ గవర్నమెంట్ కాలేజీలో అడ్మిషన్ తీసుకున్నా మధ్యలోనే ఆపేశారు. ఇంద్రప్రీత్ కౌర్‌ను వివాహం చేసుకున్నారు. ఎంపీగా గెలిచిన సంవత్సరం తర్వాత.. వీరిద్దరూ దూరం దూరంగానే వుంటున్నారు. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. ఈ ఇద్దరు పిల్లలూ తల్లి దగ్గరే వుంటున్నారు.

భగవంత్ మాన్ సింగ్ మొదటి నుంచీ ఆప్‌లో లేరు. మొట్ట మొదట ఆయన రాజకీయం మన్‌ప్రీత్ సింగ్ బాదల్ పార్టీ అయిన పంజాబ్ పీపుల్స్ పార్టీ నుంచి ప్రారంభమైంది. 2012 లో ఈ పార్టీ నుంచే ఆయన అసెంబ్లీకి పోటీ చేసి, ఓడిపోయారు. అయితే.. కొన్ని రోజుల తర్వాత మన్‌ప్రీత్ సింగ్ కాంగ్రెస్‌లో చేరిపోయారు. భగవంత్ మాన్ ఆప్ వైపు మొగ్గు చూపారు.

2014 నుంచి భగవంత్ మాన్ ఆప్‌లో కొనసాగుతున్నారు. సంగరూర్ నుంచి ఎంపీగా నిలబడి, గెలుపొందారు. దాదాపు 2 లక్షల పైచిలుకు ఓట్లతో విజయం దుందుభి మోగించారు. ఆప్‌లో సైలెంట్ వర్కర్‌గా గుర్తింపు పొందారు. సీఎం కేజ్రీవాల్‌కు నమ్మిన బంటుగా గుర్తింపు పొందారు. కేజ్రీవాల్ గీచిన గీతను దాటరని ప్రతీతి. అందరిపై అవినీతి ఆరోపణలు వచ్చినా? భగవంత్ మాన్‌పై మాత్రం ఒక్క అవినీతి ఆరోపణ రాలేదు. ఆప్‌లో ఆయన్ను అందరూ మిస్టర్ క్లీన్ అంటుంటారు. ఈ కోణమే కేజ్రీవాల్‌ను అత్యంత ఆకర్షించిందని చెబుతుంటారు.

కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి: మంత్రి ఎర్రబెల్లి

హైదరాబాద్, మార్చి 10:కేంద్ర ప్రభుత్వ సంస్థలలో 8 లక్షల 672 వేల ఉద్యోగాల ఖాళీలు ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వ సర్వీసెస్ పెన్షన్ల సహాయ మంత్రి జితేంద్ర సింగ్ ఇటీవల పార్లమెంటులో ప్రకటించారని,వెంటనే వాటిని భర్తీ చేయాలని తెలంగాణ పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే వివిధ శాఖలలో, సంస్థలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను, నిరుద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని భర్తీ చేయాలని అన్నారు. రాష్ట్ర బీజేపీ నాయకులు కేంద్ర ప్రభుత్వ శాఖలలో, సంస్థలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ కోసం ఢిల్లీలో ధర్నా చేయాలని ఈసందర్భంగా మంత్రి ఎర్రబెల్లి సూచించారు. కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ప్రతి ఐదు ఉద్యోగాలలో ఒక ఉద్యోగం ఖాళీగా ఉందని అందువల్ల ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ పై బిజెపి రాష్ట్ర నాయకులు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లోని వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్నా 80 వేల 39 ఉద్యోగాలను డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా భర్తీ చేస్తామని, అదేవిధంగా రాష్ట్రంలోని 11 వేల 103 కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం తో నియామక ప్రక్రియన వెంటనే ప్రారంభం అవుతుందని ఆయన అన్నారు.

గోవాలో మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటుకు సన్నద్ధం : కిషన్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 10: గోవా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 20 సీట్లతో అతిపెద్ద పార్టీగా అవతరించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో, కేంద్ర టూరిజం శాఖ మంత్రి, బీజేపీ నేత కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తమది మత పిచ్చి పార్టీ అని ప్రచారం చేసేవాళ్లు గోవాలో తమ హ్యాట్రిక్ విజయాన్ని చూడాలని అన్నారు. మైనారిటీలు ఎక్కువగా ఉన్న గోవాలో మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. గోవాలో తాము ఒక ఇండిపెండెంట్ అభ్యర్థిని కూడా సంప్రదించామని, ఆ స్వతంత్ర అభ్యర్థితో కలిపి తమకు 21 సీట్లు ఉన్నాయని కిషన్ రెడ్డి వెల్లడించారు.

ఉత్తరప్రదేశ్ లోనూ బీజేపీ అద్భుతమైన రీతిలో ఫలితాలు సాధించిందని, యూపీలో రెండోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. ఉత్తరాది రాష్ట్రాల్లో వరుసగా రెండుసార్లు ఓ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం అరుదైన విషయమని, అలాంటిది యూపీలోనూ, ఉత్తరాఖండ్ లోనూ వరుసగా రెండోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఉత్తరాఖండ్ లో కొన్ని కారణాల రీత్యా ముఖ్యమంత్రులు మారినప్పటికీ ప్రజలు తమపై విశ్వాసం ఉంచారని కిషన్ రెడ్డి వివరించారు. మణిపూర్ లోనూ తమదే హవా అని స్పష్టం చేశారు.

యాదాద్రి క్షేత్రంలో వేడుకగా బ్రహ్మోత్సవాలు

యాదాద్రి, మార్చి 10: యాదగిరిగుట్ట లక్ష్మీనృసింహుడు జగన్మోహినిగా భక్తులకు దర్శనమిచ్చాడు. యాదాద్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడో రోజైన గురువారం నృసింహుడిని అర్చకులు జగన్మోహినిగా అలంకరించి సేవించారు. పట్టువస్త్రాలు, బంగారు, వజ్ర, ముత్యాల ఆభరణాలు, పలురకాల పుష్పాలతో ముగ్ధమనోహర శ్రీస్వామి వారి అలంకార మూర్తులకు పారాయణీకులు, పండితులు, అర్చకులు ముందు నడుస్తుండగా బాలాలయ మండపంలో ప్రత్యేక సేవ నిర్వహించారు. వేద మంత్రోచ్చరణలు, మూలమంత్ర జపస్తోత్రాలతో మంగళ వాయిద్యాల మధ్య భక్తులు గోవింద నామస్మరణ చేశారు. స్వామి వారే పరమాత్మ, ప్రజలందరూ జీవాత్మలు అనే భగవద్గీతలోని సారానికి అనుగుణంగా జగన్మోహిని అలంకారంలో బ్రహ్మోత్సవ సేవను ఆలయ ప్రధానార్చకులు నల్లంతీగల్ లక్ష్మీనరసింహాచార్యులు, మరింగంటి మోహనాచార్యులు ఆధ్వర్యంలో ఈ వైదిక కైంకర్యాలను నిర్వహించారు.

ఇద్దరి పేద విద్యార్థులకు సాయం చేసిన మంత్రి కేటీఆర్

హైదరాబాద్, మార్చి 10:మంత్రి కేటీఆర్ సాయం కావాలని కోరిన వారికీ సాయం చేయడంలో ఎప్పుడూ ముందుంటారు. విద్య, ఆరోగ్యానికి సంబంధీచి సమస్యలతో బాధపడుతున్నవారికి కేటీఆర్ చాలా మందికి సాయం చేసారు. తాజాగా చదువులో ఉతీర్ణులైన ఇద్దరు పేద విద్యార్థులకు సాయం చేయడానికి ముందుకొచ్చారు. మరోసారి తన మంచి మనసును చాటుకున్నారు. ఆ ఇద్దరిలో ఒకరు ఐఐటీ కారగపూర్ లో ఇ

మతం కన్న మానవత్వమే మిన్న

(11 మార్చి 'వరల్డ్ డే ఆఫ్ ముస్లిమ్ కల్చర్, పీస్, డైలాగ్ అండ్ ఫిలిమ్' సందర్భంగా)

ప్రపంచ ముస్లిమ్ సమాజంలో నిగూఢంగా దాగి ఉన్న సంస్కృతి, వారసత్వాలను విశ్వవ్యాప్త ఇస్లామ్ మతస్తులకు సంపూర్ణ అవగాహన కల్పించాలనే క్రమంలో భాగంగా ప్రముఖ అమెరికన్ రచయిత-నిర్మాత జావేద్ మహమ్మద్ ప్రతిపాదనలకు అనుగుణంగా ప్రతి ఏటా 11 మార్చి రోజున 'ప్రపంచ ముస్లిమ్ సంస్కృతి, శాంతి, చర్చ మరియు ఫిలిమ్ దినం' జరుపుకోవడం 2010 నుంచి ఆనవాయితీగా మారింది. కళలతో విషయ అవగాహన సులభంగా జరుగుతుందని తలచి, ముస్లిమ్ మత సంస్కృతుల పట్ల ప్రపంచ ప్రజలకు తెలియపరచడానికి ఫిలిమ్ మాధ్యమం అధిక ప్రభావాన్ని చూపడంలో ఉపయోగపడుతుందని వివరించారు. ప్రతిభావంతమైన ముస్లిమ్ ఫిలిమ్ నిర్మాతలు, దర్శకులను ప్రోత్సహిస్తూ, సినిమాల ద్వారా మత సంస్కృతులను ఇతరులు ఆకలింపు చేసుకొనుటతో శాంతి నెలకొంటుందని ప్రతిపాదించారు. ఇస్లామిక్ కళల్లో చేతి వ్రాత (కాలీగ్రఫీ)కు అధిక ఆదరణ ఉంది. కాలీగ్రఫీ మాధ్యమంగా ఖురాన్ బోధనలు, అరాబిక్ సామెతలను ప్రదర్శిస్తారు. ఇలాంటి అందమైన ఆకర్షణీయమైన ఇస్లామిక్ కళాబోధనల పట్ల ముస్లిమ్‌లే కాకుండా ఇతర మతస్తులు కూడా మక్కువ చూపుతారు. ఇస్లామ్‌లోని మత వైవిధ్యాలను, విలక్షణతలను తెరపై చూపడంలో ఆస్కార్ అవార్డుల విజేతలైన అస్గర్ ఫర్హాదీ ('ఏ సెపరేషన్' సినిమా), మహెర్షాలా అలీ (అరబ్ ఇన్ అమెరికా) లాంటి అనేక ఫిలిమ్ నిర్మాతలు ముందుకు రావాలని ముస్లిమ్ సమాజం కోరుకుంటున్నది.

భౌగోళికంగా ఇస్లామ్ మతంలో ఈస్టర్న్ ఏసియా, మిడిల్ ఈస్టర్న్, అమెరికన్ ప్రాంతాల ముస్లిమ్‌ల సంస్కృతి, ఆచార వ్యవహారాలలో కొంత సారూప్యత ఉన్నప్పటికీ, కొన్ని స్పష్టమైన తేడాలు కూడా ఉన్నాయని గమనించారు. మత విశ్వాసాలు, పెద్దల్ని గౌరవించడం, శాంతి భావనల స్థాపన లాంటి ఆచారాలు అంతటా కనిపిస్తాయి. ప్రపంచ ముస్లిమ్‌ల మధ్య నెలకొన్న వ్యత్యాసాలను చెరిపి, సంభాషణలతో సమైక్యతను సాధించి వారందరిని ఏకతాటి పైకి తేవడానికి 11 మార్చి వేదిక పని చేస్తుంది. ఇండోనేషియా, పాకిస్థాన్, చైనా, రష్యా, అమెరికా, యూరప్ ప్రాంతాలకు చెందిన పలు ముస్లిమ్ వర్గాలను ఏకం చేయటానికి కళలు, చలన చిత్ర మాధ్యమాలను తీసుకోవడం సముచితమని నమ్ముతున్నారు. ముస్లిమ్‌ల వస్త్రధారణ, ఆహార అలవాట్లు, వివాహ పద్ధతులు, ఇతర ఆచారాల మధ్య వ్యత్యాసాలను అవగాహన పరుచుకోవడం, ఐక్యత సాధించడం జరగాలి. ఇస్లామ్ మతంలోని ముఖ్యమైన ఐదు విశ్వాసాలైన రోజు ఐదుసార్లు ప్రార్థనలు, 'అల్లాహ్'ను ఏకైక దేవుడిగా పూజించడం, ఆదాయంలో కొంత భాగం దానం చేయడం, మక్కా సందర్శన, రంజాన్ ఉపవాసాలు పాటించడం లాంటివి అన్ని వర్గాల ముస్లిమ్‌లకు వర్తిస్తాయి.

'ముస్లిమ్' అంటే 'దేవుడికి సమర్పణ (సబ్‌మిషన్ టు గాడ్)' అని, 'ఇస్లామ్' అంటే 'లొంగిపోవడం (సరెండర్)' అని అర్థం చేసుకోవాలి. ప్రపంచ మతాల్లో 2వ అతి పెద్ద మతంగా ఇస్లామ్‌కు పేరుంది. ప్రవక్త (ప్రోహాఫెట్), గాడ్ మధ్య జరిగిన సంభాషణగా 'ఖురాన్'ను గుర్తిస్తారు. షియా, సున్నీ వర్గాలుగా ఇస్లామ్ మతస్తులు విడిపోయి ఉన్నారు. 11 మార్చి రోజున నిర్వహించే ప్రపంచ సంస్కృతి, శాంతి, సంభాషణ, ఫిలిమ్ దినోత్సవంలో విద్యాసంస్థలు, పౌర సమాజ కేంద్రాలు, ప్రార్థనామందిరాల్లో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాల ఫలితంగా ముస్లిమ్‌లు ఐక్యత సాధించడం, ఇతర మతస్తుల్లో పరమత సహనం పెరుగుతాయి. ప్రపంచమే కుగ్రామమైన వేళ శాంతియుత సహజీవనమే ప్రగతికి పునాది అని నమ్ముతూ, మతం కన్న మానవత్వం మిన్న అని ప్రచారం చేద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

సీఎం కేసీఆర్ ఉద్యోగ నోటిఫికేషన్ల ప్రకటన పై హావేలి ఘనపూర్ మండల కేంద్రంలో సంబరాలు చేసిన ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి.

మెదక్ మార్చి 10 (నేటి నిజం ప్రతినిధి) శాసనసభలో సీఎం కేసీఆర్ గారు భారీగా 80,039 ఉద్యోగాల నోటిఫికేషన్ లు, 11,139 మంది కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ ప్రకటించి రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులకు వరాల జల్లు కురిపించిన సందర్భాన్ని పురస్కరించుకుని సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి గారు హావేలి ఘనపూర్ మండల కేంద్రంలో బాణసంచా కాల్చి సంబరాలు జరిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుండి చౌరస్తా వరకు స్థానిక నాయకుల తో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎంఎల్‌సి గారు మాట్లాడుతూ సిఎం కేసిఆర్ గారు అసెంబ్లీ లో ఇంత భారీ స్థాయిలో ఉద్యోగ నోటిఫికేషన్ లకు సంబంధించి ప్రకటన చేయడం చారిత్రాత్మకమైన ఘట్టం అని ఎంఎల్‌సి గారు తెలిపారు. నీళ్ళు నిధులు నియామకాల కోసం చేసిన తెలంగాణ ఉద్యమం ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంనకు పొరుగు రాష్ట్రమైన ఏపీ తో, కేంద్రంతో ఉన్న ఇబ్బందులను పరిష్కరించుకొని 33 జిల్లాలను, కొత్త జోన్ లను ఏర్పాటు చేసుకొని రాష్ట్ర పతి గారికి పంపితే కేంద్రం సహకరించక కాలయాపన జరిగింది. రాష్ట్రపతి ఉత్తర్వులు రాకుండా అడ్డుకుంది. కాలయాపన చేస్తూనే రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇబ్బంది పెడుతూ ఉద్యోగాల నోటిఫికేషన్ లు వేయడం లేదని టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బద్నామ్ చేశారని ఎంఎల్‌సి పేర్కొన్నారు. అటెండర్ స్థాయి నుండి ఉన్నత స్థాయి అధికారి వరకు పదోన్నతులు ఇచ్చి 317 జీవో ప్రకారం అన్ని జిల్లాల లో బదిలీలు చేసి తదనుగుణంగా ఏర్పడిన ఖాళీలను గుర్తించి నోటిఫికేషన్ ప్రకటన చేయడం జరిగిందని తెలిపారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నుండి ఇప్పటివరకు 1,33, 942 ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందని, నూతనంగా 80, 039 నూతన ఉద్యోగాలకు నోటిఫికేషన్ లకు ప్రకటన జారీచేశారు. 11,139 ల కాంట్రాక్ట్ ఉద్యోగాలను క్రమబద్ధీకరించింది అని తెలిపారు. జిల్లా స్థాయిలో నియమించే ఉద్యోగాల్లో 95 శాతం స్థానికులకు ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర పతి ఉత్తర్వులు వచ్చిన తర్వాత కూడా 33 జిల్లాలు రద్దు అవుతున్నాయని ప్రజలను ప్రతిపక్షాలు అయోమయానికి గురి చేశాయని ఎంఎల్‌సి గారు విమర్శించారు. గత ప్రభుత్వాలు ఇంత భారీ స్థాయిలో ఎప్పుడూ ఉద్యోగాలు ఇవ్వలేదని, ఇచ్చిన్న ఉద్యోగాలను స్థానికేతరులకు దోచి పెట్టారని ఎంఎల్‌సి గారు పేర్కొన్నారు. 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోడి ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చేయి చూపిందని, మోదిని ప్రశించడానికి సత్తా లేని నాయకులు రాష్ట్రంలో నోరు పారేసుకోవడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

తెలంగాణ యువతకు మంచి భవిష్యత్ కల్పించ దానికి కేసిఆర్ ఎన్నో ఆలోచనలు చేస్తున్నారని ఎంఎల్‌సి అన్నారు. ప్రభుత్వం చేపట్టిన మంచి పనులను సమర్థిస్తే ప్రజల్లో ప్రతిపక్షాలకు కనీస ఆదరణ ఉంటుందని తెలిపారు. అర్థ రహితమైన ఆరోపనలతో అవాకులు చెవాకులు పేల్చే నాయకులు, పార్టీలను ప్రజలు తరిమి కొడతారని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ గారితో పాటు నిజాంపేట్ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్, హవేళి ఘనపూర్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి , సర్పంచులు నోముల శ్రీకాంత్, దేవగౌడ్, యామి రెడ్డి, మహిపాల్ రెడ్డి, సాయా గౌడ్, శ్రీను నాయక్, రాజా సింగ్, వినోద్, ఎంపీటీసీ చిట్యాల శ్రీనివాస్, సిద్ది రెడ్డి, ఎఎంసీ డైరెక్టర్ సాప సాయిలు, ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్,

టీఆర్ఎస్ నాయకులు గోపాల్ రావు, నరేందర్ రెడ్డి, రామచందర్ రెడ్డి, కృష్ణ, మేక సాయిలు, దుంక ప్రవీణ్, మామిడి యాదగిరి లు ఉన్నారు.

జిల్లా ఉపాధి కార్యాలయంలో రిజిస్ట్రేషన్ కౌంటర్ ప్రారంభం..!

సంగారెడ్డి మార్చి 10 (నేటి నిజం ప్రతినిధి) జిల్లాకు చెందిన యువత ఉపాధి కల్పన కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి గాను జిల్లా ఉపాధి కార్యాలయంలో కొత్తగా రిజిస్ట్రేషన్ కౌంటర్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఉపాధి అధికారి వందన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకునే యువతీ యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్లు, బోనఫైడ్ సర్టిఫికెట్, ఎస్ఎస్ సి మెమో, కుల ,ఆదాయ ధ్రువీకరణ, ఆధార్ కార్డ్ ఒరిజినల్ కాపీలతో పాటు పాస్ పోర్ట్ సైజ్ ఫోటో ఒకటి తీసుకుని రావాలని ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లాలోని యువత ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

భారతదేశానికి చెందిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసర్చ్ కు మరియు యుకె కి చెందిన ఆక్స్ ఫోర్డ్ యూనివర్సిటి కి మధ్య సంతకానికి ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 10:భారతదేశాని కి చెందిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసర్చ్ (ఐసిఎమ్ఆర్) కు మరియు యుకె కి చెందిన ఆక్స్ ఫోర్డ్ యూనివర్సిటి కి మధ్య 2021వ సంవత్సరం నవంబరు లో సంతకాలు జరిగినటువంటి మరియు భారత ప్రభుత్వ (వ్యాపార లావాదేవీ) నియమాలు, 1961 తాలూకు రెండో షెడ్యూలు లోని నియమం 7 (డి) (తి) కి అనుగుణం గా ఉన్నటువంటి ఒక అవగాహన పూర్వక ఒప్పంద పత్రం (ఎమ్ఒయు) ను గురించిన వివరాల ను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న సమావేశమైన కేంద్ర మంత్రివర్గానికి తెలియజేయడమైంది.

ఎమ్ఒయు తాలూకు ముఖ్య ఉద్దేశ్యాలు :

ఈ ఎమ్ఒయు యొక్క ముఖ్య ఉద్దేశ్యాల లో.. భారతీయ శాస్త్రవేత్తలు మరియు పరిశోధకుల కు సామర్థ్యాల పెంపుదల, అంతర్జాతీయ ప్రమాణాలు మరియు నియంత్రణ సంబంధి అవసరాల కు తులతూగే విధం గా సమాచార సేకరణ, తమ సొంత నిధుల ను ఉపయోగిస్తూ న్యాయబద్ధత ను మరియు సార్వభౌమత్వ సిద్ధాంతాన్ని అనుసరిస్తూ సామర్థ్య వికాసం కోసం ఒక రీజినల్ హబ్ గా మారే దిశ లో భారతదేశం అభివృద్ధి చెందడం, ఐసిఎమ్ఆర్ లో ఫలితాల ను సాధించడానికి ఇన్ ఫెక్యస్ డిజీజ్ డేటా అబ్జర్వేటరి (ఐడిడిఒ) సెక్రటేరియట్ ద్వారా కాలబద్ధ ఆతిథ్యాన్ని ఇవ్వడం సహా సంయుక్తంగా నిధుల సమీకరణ, ఇంకా ఆ నిధుల ను పంచుకోవడం, డేటా లోను మరి దానికి మించి భాగస్వామ్యాన్ని నిర్మించుకోవడం, ఇంకా నైపుణ్యాల ను న్యాయబద్ధం గాను, పారదర్శకమైన పద్ధతి లోను పంచుకోవడం వంటివి భాగం గా ఉన్నాయి.

మిగులు భూమిని నగదుగా మార్చడం అనే ప్రక్రియను చేపట్టడానికి నేషనల్ ల్యాండ్ మానిటైజేషన్కార్పొరేషన్‌ను ఒక స్పెషల్ పర్పస్ వెహికిల్ (ఎస్ పివి) రూపంలో ఏర్పాటు చేయడానికి ఆమోదం తెలిపిన మంత్రిమండలి

నేషనల్ లేండ్ మానిటైజేషన్ కార్పొరేషన్ (ఎన్ఎల్ఎమ్ సి) ని భారత ప్రభుత్వ పూర్తి యాజమాన్యంలోని కంపెనీ గా ఏర్పాటు చేసేందుకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ ఎన్ఎల్ఎమ్ సి కి 5,000 కోట్ల రూపాయల ప్రారంభిక అధీకృత వాటా మూలధనం తో పాటు 150 కోట్ల రూపాయలు చెల్లించిన వాటా మూలధనం ఉంటుంది. ఎన్ఎల్ఎమ్ సి అనేది కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ల (సిపిఎస్ఇ స్) కు చెందిన మరియు ఇతర ప్రభుత్వ ఎజెన్సీల కు చెందిన మిగులు భూమి, ఇంకా భవనాల రూపంలోని ఆస్తుల ను నగదు గా మార్చే ప్రక్రియ (నగదీకరణ) ను నిర్వహించనుంది. ఈ ప్రతిపాదన 2021-22 సంవత్సరాని కి గాను చేసినటువంటి బడ్జెటు ప్రకటన కు అనుగుణం గా ఉంది.

అంతగా ప్రాముఖ్యం లేనటువంటి ఆస్తుల నగదీకరణ ఫలితం గా ఉపయోగంలో లేని, లేదా పాక్షిక ఉపయోగంలో ఉన్న ఆస్తులను నగదీకరించడం ద్వారా ప్రభుత్వం గణనీయమైన టువంటి ఆదాయాన్ని చేజిక్కించుకొనేందుకు అవకాశం ఏర్పడుతుంది.

ప్రస్తుతం, అసలు ఉపయోగం లో లేనేలేనటువంటి లేదా పాక్షికం గా మాత్రమే ఉపయోగం లో ఉన్నటువంటి భూమి, భవనాలు కీలకేతర ఆస్తుల రూపం లో సిపిఎస్ఇ ల వద్ద చెప్పుకోదగిన పరిమాణం లో ఉన్నాయి. వ్యూహాత్మక పెట్టుబడి ఉపసంహరణ ప్రక్రియ లో ఉన్న సిపిఎస్ఇ లు గాని, లేదా మూసివేత ముంగిట నిలచిన సిపిఎస్ఇ ల విషయం లో గాని ఈ మిగులు భూమి మరియు అప్రాధాన్య ఆస్తుల నగదీకరణ వాటి విలువ నిర్ధారణ లో కీలకం అవుతున్నాయి. ఎన్ఎల్ఎమ్ సి ఈ ఆస్తుల మానిటైజేషన్ కు తోడ్పడి, ఈ ప్రక్రియ కు సమర్థన ను అందిస్తుంది. పాక్షిక ఉపయోగం లో జరుగుతూ ఉన్నటువంటి ఈ ఆస్తుల ను ఉత్పాదన ఆధారితం గా ఉపయోగం లోకి తీసుకు రావడం వల్ల ప్రైవేటు రంగం యొక్క పెట్టుబడి కి ప్రోత్సాహం లభించడానికి మార్గం సుగమం అవుతుంది. స్థానిక ఆర్థిక వ్యవస్థ కు దన్ను లభిస్తుంది. ఆర్థిక, సామాజిక, మౌలిక సదుపాయాల కల్పన కు ద్రవ్య వనరులు అంది వస్తాయి.

ఎన్ఎల్ ఎమ్ సి, మూతపడ్డ సిపిఎస్ఇ మరియు ప్రభుత్వ యాజమాన్యాన్ని కలిగివున్న సిపిఎస్ఇ లు ఏవయితే వ్యూహాత్మక పెట్టుబడి ఉపసంహరణ ప్రక్రియ లో భాగం అయ్యాయో, వాటి కి చెందిన మిగులు భూమి మరియు భవన రూప ఆస్తుల స్వామిత్వాన్ని దక్కించుకొంటుంది. వాటి ని నిర్వహిస్తుంది, వాటి నగదీకరణ బాధ్యతల ను నిర్వర్తిస్తుంది. దీనితో సిపిఎస్ఇ ల మూసివేత ప్రక్రియ వేగం పుంజుకొంటుంది, ప్రభుత్వ స్వామిత్వం లోని సిపిఎస్ఇ ల తాలూకు వ్యూహాత్మక పెట్టుబడి ఉపసంహరణ ప్రక్రియ సైతం సరళతరం అయిపోతుంది. ఈ ఆస్తుల ను వాటి నిర్వహణ మరియు నగదీకరణ లలో దక్షత కలిగివుండేటటువంటి ఎన్ఎల్ఎమ్ సి కి బదలాయించడానికి వీలవుతుంది. ఎన్ఎల్ఎమ్ సి ఇతర ప్రభుత్వ కంపెనీల (సిపిఎస్ఇ లు సహా) కు సంప్రదింపు మరియు సమర్థన సేవల ను అందిస్తుంది; తద్వారా అవి వాటి యొక్క అప్రాధాన్య ఆస్తుల ను సముచిత రీతి న గుర్తించి, వాటి నగదీకరణ కు నడుంకట్టి గరిష్ట విలువ ను రాబట్టుకోగలవన్న మాట. ఈ కేసుల లో సిపిఎస్ఇ లు- ఏవయితే వ్యూహాత్మక పెట్టుబడి ఉపసంహరణ ప్రక్రియలో గాని లేదా వ్యూహాత్మక పెట్టుబడి ఉపసంహరణ నంబంధి జాబితా లో ఉన్నాయో- ఎన్ఎల్ఎమ్ సి మిగులు భూమి నగదీకరణ ను ఒక ఏజెన్సీ మాదిరి గా మెరుగైన విధివిధానాలను అనుసరిస్తూ, కార్యాన్ని ముగిస్తుంది. అంతేకాక ఎసెట్ మానిటైజేషన్ ప్రోగ్రాము ను అమలు పరచడం లో ప్రభుత్వాని కి ఎన్ఎల్ఎమ్ సి ఒక రిపాజిటరీ వలె వ్యవహరినస్తూ, సాంకేతికపరమైన సలహా ను అందించేందుకు కూడాను ఆస్కారం ఉంది.

సిపిఎస్ఇ మరియు ఇతర ప్రభుత్వ ఏజెన్సీల కు బదులు గా పనిచేస్తూ ఎన్ఎల్ఎమ్ సి భూమి రూప ఆస్తుల నిర్వహణను, నగదీకరణ ను చేపడుతుంది. ఈ కార్యం కోసం అవసరమైన సాంకేతిక ప్రావీణ్యాన్ని ఎన్ఎల్ ఎమ్ సి కి సంతరించడం జరుగుతుంది. ఎన్ఎల్ఎమ్ సి కి చెందిన డైరెక్టర్ ల బోర్డు లో కేంద్ర ప్రభుత్వ సీనియర్ అధికారులు, ప్రముఖ నిపుణులు ఉంటారు. వారు కంపెనీ ని మెరుగైన పద్ధతి లో నడుపుతుంటారు. ఎన్ఎల్ఎమ్ సి కి చైర్ మన్ ను మరియు ప్రభుత్వేతర డైరెక్టర్ లను ప్రతిభ ఆధారిత ఎంపిక ప్రక్రియ మాధ్యమం ద్వారా నియమించడం జరుగుతుంది.

స్థిరాస్తి బజారు లో ఎసెట్ మానిటైజేషన్ కోసం విశేషమైన కార్యకుశలత్వం, ప్రావీణ్యం అవసరమవుతాయి. దీని పరిధి లోకి పరిశోధన, చట్ట సంబంధి పరిశీలన, మూల్య నిర్ధారణ, మాస్టర్ ప్లాన్ రూపకల్పన, పెట్టుబడి సంబంధి బ్యాంకింగ్, భూమి నిర్వహణ వంటివి వస్తాయి. ఈ నైపుణ్యాల ప్రాముఖ్యాన్ని గుర్తెరిగి ప్రైవేటు రంగం నుంచి, ఇంకా నేషనల్ ఇన్ వెస్ట్ మెంట్ ఎండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (ఎన్ఐఐఎఫ్), ఇన్ వెస్ట్ ఇండియా వంటి ప్రభుత్వ కంపెనీల నుంచి వృత్తి నిపుణుల ను నియమించుకోవాలని నిర్ణయించడమైంది. ఎన్ఎల్ఎమ్ సి లో పూర్తి కాలం పని చేసే సిబ్బంది కనీస స్థాయి లో ఉంటారు. వారిని మార్కెట్ నుంచి నేరు గా కాంట్రాక్ట్ ప్రాతిపదిక న ఎంపిక చేసుకోవడం జరుగుతుంది. ప్రైవేటు రంగాని కి చెందిన అనుభవజ్ఞులైన వృత్తి నిపుణుల ను భర్తీ చేసుకొని, వారికి తగిన వేతనాల ను ఇచ్చి దీర్ఘకాలం పాటు వారి సేవల ను వినియోగించుకొనేందుకు తగిన వెసులుబాటుల ను ఎన్ఎల్ఎమ్ సి బోర్డు కు ఇవ్వడం జరుగుతుంది.

ఆర్థిక మంత్రిత్వ శాఖ లోని డిపార్ట్ మెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ (డిపిఇ) సదరు కంపెనీ ని ఏర్పాటు చేసి, దీని కోసం పాలన పరమైన మంత్రిత్వ శాఖ గా వ్యవహరిస్తుంది.

రెండో షెడ్యూల్‌కు ప్రతిపాదించిన సవరణలు ఆమోదించిన కేంద్ర మంత్రివర్గం

హైదరాబాద్, మార్చి 10:కొన్ని ఖనిజాలకు సంబంధించి రాయల్టీ రేటును సవరించేందుకు అవకాశం కల్పించే విధంగా గనులు మరియు ఖనిజాల (అభివృద్ధి మరియు నియంత్రణ) చట్టం, 1957 రెండో షెడ్యూల్కు సవరణలు చేయాలన్న ఖనిజ మంత్రిత్వ శాఖ ప్రతిపాదనకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన ఈ రోజు జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపింది. గ్లాకోనైట్, పొటాష్, ఎమరాల్డ్, ప్లాటినం గ్రూప్ ఆఫ్ మెటల్స్ (పిజిఎం), అండలూసైట్, సిల్లిమనైట్ మరియు మాలిబ్డినంలకు సంబంధించి రాయల్టీ రేటును సవరించాలని ప్రతిపాదించారు.

మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం వల్ల గ్లాకోనైట్, పొటాష్, ఎమరాల్డ్, ప్లాటినం గ్రూప్ ఆఫ్ మెటల్స్ (ఖఉఓ), అండలూసైట్, సిల్లిమనైట్ మరియు మాలిబ్డినం గనులను వెళ్ళాం వేసేందుకు వీలవుతుంది. దీనివల్ల ఈ ఖనిజాల దిగుమతులు తగ్గుతాయి. దిగుమతులు తగ్గడంతో పాటు ఖనిజ రంగంతో పాటు ఉత్పత్తి రంగంలో ఉపాధి అవకాశాలు పెరిగి సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుంది. ఖనిజ రూపంలో లభించే అండలూసైట్, సిల్లిమనైట్ మరియు క్యైనైట్‌లకు రాయల్టీ రేటు అదే స్థాయిలో ఉంచబడుతుంది.

మంత్రివర్గం తెలిపిన ఆమోదం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ సమగ్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే ఖనిజాల దిగుమతులు గణనీయంగా తగ్గుతాయి. దిగుమతులు తగ్గితే విలువైన విదేశీ మారక ద్రవ్యం ఆదా అవుతుంది. ఖనిజాల స్థానిక ఉత్పత్తి పెరగడం వల్ల వీటి అవసరాల కోసం విదేశాలపై ఎక్కువగా ఆధారపడాల్సి ఉండదు. దేశంలోనే తొలిసారిగా గ్లాకోనైట్, పొటాష్, ఎమరాల్డ్, ప్లాటినం గ్రూప్ ఆఫ్ మెటల్స్, అండలూసైట్ మరియు మాలిబ్డినమ్‌లకు సంబంధించి మినరల్ బ్లాక్‌లను వేలం వేసేందుకు మంత్రివర్గ నిర్ణయం దోహదపడుతుంది.

పారదర్శకంగా, వివక్షకు తావులేకుండా దేశ ఖనిజ సంపదను వేలం పద్ధతిలో కొన్ని మినహాయింపులతో కేటాయించేందుకు వీలు కల్పించే విధంగా 2015లో చట్టానికి సవరణలు చేయడంతో దేశంలో నూతన అధ్యాయం ప్రారంభమయింది. 2015లో ప్రారంభమైన వేలం విధానం పరిపక్వత సాధించింది. ఖనిజ రంగానికి మరింత అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో 2021లో చట్టంలో మరికొన్ని సవరణలు చేయడం జరిగింది. సంస్కరణల అమలులో భాగంగా ఖనిజ బ్లాకుల వేలం, ఉత్పత్తిని పెంచడం, దేశంలో వ్యాపార సౌలభ్యాన్ని మెరుగుపరచడం లాంటి చర్యలను అమలు చేసిన ప్రభుత్వం స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో ఖనిజ రంగం కీలక పాత్ర పోషించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇచ్చిన ఆత్మ నిర్భర్ భారత్ సాధన పిలుపును స్ఫూర్తిగా తీసుకున్న గనుల శాఖ దేశంలో ఖనిజ నిక్షేపాలను వెలికి తీసేందుకు కృషి ప్రారంభించింది. దీనితో వేలం వేసేందుకు మరిన్ని గనులు అందుబాటులోకి వచ్చాయి. ఇనుప ఖనిజం, బాక్సైట్, సున్నపురాయి వంటి సాంప్రదాయ ఖనిజాల కోసం మాత్రమే కాకుండా, దిగుమతి చేసుకుంటున్న ఖనిజాలు, ఎరువుల ఖనిజాలు, క్లిష్టమైన ఖనిజాలు మరియు ఖనిజాలను వెలికి తీసేందుకు అన్వేషణ కార్యకలాపాలు పెరిగాయి.గత 4-5 సంవత్సరాలలో, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా మరియు మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ వంటి కేంద్ర సంస్థలు అన్వేషణ సాగించి ఇంతవరకు వెలికి తీయని గనులను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదికలు సమర్పించాయి. దేశ అవసరాల కోసం ఇంతవరకు గ్లాకోనైట్, పొటాష్, ఎమరాల్డ్, ప్లాటినం గ్రూప్ ఆఫ్ మెటల్స్, అండలూసైట్ మరియు మాలిబ్డినమ్‌లను పూర్తిగా విదేశాల నుంచి దిగుమతి చేసుకోవడం జరుగుతోంది. ఖనిజ రంగంలో స్వావలంబన సాధించేందుకు అవకాశం కల్పించే విధంగా గ్లాకోనైట్, పొటాష్, ఎమరాల్డ్, ప్లాటినం గ్రూప్ ఆఫ్ మెటల్స్, అండలూసైట్ మరియు మాలిబ్డినమ్ గనులను వేలం వేసేందుకు అంగీకరించాయి. అయితే, గ్లాకోనైట్, పొటాష్, ఎమరాల్డ్, ప్లాటినం గ్రూప్ ఆఫ్ మెటల్స్, అండలూసైట్ మరియు మాలిబ్డినమ్‌లకు రాయల్టీ రేటును విడిగా నిర్ణయించక పోవడంతో వీటిని వెలికి తీసేందుకు అవసరమైన సహకారం అందలేదు.

దీనిని గుర్తించిన గనుల శాఖ వేలం లో ఎక్కువ మంది పాల్గొనేలా చూసేందుకు సహేతుకమైన రాయల్టీ రేట్లు ప్రతిపాదించింది. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం వీటికి ఆమోదం తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వాలు, వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలు/ విభాగాలతో విస్తృతంగా చర్చలు జరిపిన తరువాత ఈ రేట్లు ఖరారు చేయడం జరిగింది. ఈ ఖనిజాలకు సంబంధించి బ్లాకులను వేలం వేసేందుకు అవసరమైన సరాసరి అమ్మకం ధరను నిర్ణయించేందుకు గనుల శాఖ అవసరమైన సహకారం అందిస్తుంది.

రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో దేశంలో 145 మినరల్ బ్లాక్‌లు విజయవంతంగా వేలం వేయబడ్డాయి. 2021 సంవత్సరంలో చట్టానికి చేసిన సవరణల ద్వారా అమల్లోకి వచ్చిన సంస్కరణలు ఆశించిన ఫలితాలను ఇవ్వడం తో 2021-22 ఆర్థిక సంవత్సరంలో 146 బ్లాకులకు పైగా వేలానికి ఉంచబడ్డాయి. వీటిలో 34 బ్లాకుల వేలం ప్రక్రియ ఈ ఆర్థిక సంవత్సరంలో విజయవంతంగా పూర్తయింది. గ్లాకోనైట్/ పొటాష్, ఎమరాల్డ్, ప్లాటినం గ్రూప్ ఆఫ్ మెటల్స్ , అండలూసైట్ మరియు మాలిబ్డినం వంటి ఖనిజాల కోసం రాయల్టీని నిర్ణయించి సరాసరి అమ్మకం ధరలు ఖరారు చేయడం వల్ల వేలం కోసం వచ్చే బ్లాక్‌ల సంఖ్యను పెంచుతుంది.

గ్లాకోనైట్ మరియు పొటాష్ వంటి ఖనిజాలను వ్యవసాయంలో ఎరువుగా ఉపయోగిస్తారు. వివిధ పరిశ్రమలు మరియు వినూత్న అవసరాల కోసం ఉపయోగించే ప్లాటినం గ్రూప్ ఆఫ్ మెటల్స్ అధిక విలువ కలిగిన మెటల్. అండలూసైట్, మాలిబ్డినం వంటి ఖనిజాలు పారిశ్రామిక అవసరాలకు ఉపయోగించే ముఖ్యమైన ఖనిజాలు.

దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని దేశంలో ఈ ఖనిజాల ఉత్పత్తిని ప్రోత్సహించడం వల్ల పొటాష్ ఎరువులు మరియు ఇతర ఖనిజాల దిగుమతులను తగ్గించడానికి వీలవుతుంది. గనుల మంత్రిత్వ శాఖ తీసుకున్న ఈ చర్య మైనింగ్ రంగంలో ఉపాధి అవకాశాలను కూడా పెంచుతుందని భావిస్తున్నారు. అనుబంధ పరిశ్రమలు మరియు వ్యవసాయానికి అవసరమైన ఖనిజాల లభ్యతను కూడా ప్రభుత్వ చర్య మెరుగు పరుస్తుంది.

పంజాబ్ రైతుల హృదయాల్లో మోడీపై ఆగ్రహమే బిజెపి ఓటమికి కారణం - శరద్ పవార్

న్యూఢిల్లీ, మార్చి 10:పంజాబ్ రైతుల హృదయాల్లో ప్రధాని నరేంద్ర మోడీపై ఆగ్రహం నెలకొందని ఎన

సీఎం కేసీఆర్ ఉద్యోగ ప్రకటనతో రాష్ట్ర వ్యాప్తంగా ఆనందోత్సవాళ్ళు

రాజన్న సిరిసిల్ల, మార్చి 10:(నేటినిజం ప్రతినిధి):వేములవాడ అర్బన్ మండలం మండలం సంకేపల్లి గ్రామంలో టీఆర్ఎస్ పార్టీ ఆధ్యర్యనీలో గురువారం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.

బణసంచా కాల్చి మిటాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. జై కేసీఆర్ నినాదాలతో హోరెత్తినీచ్చారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ రెడ్డవేని పావని పరుశరాములు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగ పోస్టులను భర్తీ చేస్తానమని సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించడం పట్ల యావత్ రాష్ట్రం హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. 91 వేలకు పైగా ఇంత పెద్ద ఖాళీల భర్తీ దేశంలో ఏ రాష్ట్రము చేయలేదన్నారు. ప్రాణాలను అడ్డుపెటి రాష్ట్రాన్ని సాధించిన సీఎం కేసీఆర్ అదే స్ఫూర్తి తో నమ్ముకున్న ప్రజల కోసం ఉద్యోగ ప్రకటన చేశారని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తూ దేశంలోనే మన రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మచ్చ బుచ్చయ్య , ఉపాధ్యక్షుడు పెరుగు పర్శరాములు ,టీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు పోచంపల్లి కనకయ్య ,రైతు సమన్వయ సమితి డైరెక్టర్ పెరుగు ఎల్లయ్య ,టీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండరి శ్రీనివాస్, మారవేని మల్లేశం , పండుగ అంజయ్య, మహేష్ జయంత్ రాము,మల్లేశం, స్వామి బాలయ్య తదితరులు పాల్గొన్నారు

నిరుద్యోగ బాంధవుడు సీఎం కేసీఆర్ -అరె పల్లి సర్పంచ్ నవీన రాజు

రాజన్న సిరిసిల్ల, మార్చి 10:(నేటినిజం ప్రతినిధి): నిరుద్యోగుల పాలిట ఆపద్భాందువు సీఎం కేసీఆర్ అని వేములవాడ అర్బన్ మండలం ఆరెపల్లి గ్రామ సర్పంచ్ ఇటిక్యాల నవీన రాజు పేర్కొన్నారు.సిఎం కెసిఆర్ ఉద్యోగాల ప్రకటన తో అరె పల్లి గ్రామంలో టీఆర్ఎస్ గ్రామ శాఖ నాయకులతో కలిసి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.బాణసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలుజరుపుకున్నారు.కెసిఆర్ నినాదాలతో హోరెత్తించారు ఈ సందర్భంగా సర్పంచ్ నవీన రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని శాఖాల్లో ఉన్న కొలువుల భర్తీకి సీఎం కేసీఆర్ పూనుకోవడం శుభపరిణామమన్నారు. ఇప్పటికే లక్షాన్నరకు పైగా ఉద్యోగాలకు భర్తీ చేసిన తెలంగాణ ప్రభుత్వం త్వరలో 90వేలకు పైగా ఖాళీలున్న ఉద్యోగాలను కూడా భర్తీ చేసేందుకు శ్రీకారం చుట్టడంతో ప్రతిపక్షాలకు విమర్శించే అవకాశం లేకుండా పోతుందన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను సైతం క్రమబద్ధీకరణ చేస్తామని చెప్పడంతో వారి ఆనందాలకు అవధుల్లేకుండా పోయాయన్నారు. ఎంతగానో ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న యువతకు సీఎం కేసీఆర్ చేసిన ఈ ప్రకటనతో ఆత్మవిశ్వాసం రెట్టింపు అయ్యిందని తెలిపారు. అన్నింటి కంటే ముఖ్యంగా వయోపరిమితిని పెంచడం పట్ల అన్ని వర్గాల నిరుద్యోగ యువతనుంచి హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయని ఇది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్ ఘనతగా చెప్పుకోవచ్చని నవీన రాజు అన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిలు వేని మల్లేశం ,టీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు గుండె కార్ల నరేష్ ,రాజిరెడ్డి టీఆర్ఎస్ గ్రామ శాఖ నాయకులు తదితరులు పాల్గొన్నారు ,

ప్రేమించి పెళ్లాడాడు.. ఇప్పుడు వద్దంటున్నాడు- భర్త ఇంటి ముందు భార్య దీక్ష

వరంగల్, మార్చి 10:ప్రేమించి పెళ్లి చేసుకున్న వ్యక్తి ఇప్పుడు వద్దంటున్నారంటూ భర్త ఇంటి ముందు ఓ వివాహిత ఆందోళన చేపట్టింది. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం బట్టు తండాలో బాదావత్ అనిల్ కుమార్ ఇంటి ముందు అతని భార్య స్రవంతి ఆందోళన చేపట్టింది. చౌటపల్లి శివారు లచ్చ తండాకు చెందిన స్రవంతితో ఈ ఏడాది జనవరిలో అతనితో ప్రేమ వివాహం చేసుకుంది. అయితే నెల 15 రోజులు కాపురం చేసిన అనిల్ కుమార్.. ఇప్పుడు తనను వద్దంటున్నాడని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. దీంతో ఏం చేయాలో తెలియక గురువారం స్రవంతి తన భర్త ఇంటి ముందు నిరసన దీక్ష చేపట్టింది. తన భర్తే కావాలంటూ తనకు న్యాయం చేయాలని ఆమె అధికారులు వేడుకుంది.

ఉపరాష్ట్రపతి ఔదార్యం.. విధివంచిత కుటుంబానికి ఆర్థిక సాయం

అమరావతి, మార్చి 10:ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు మరోసారి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. విజయవాడకు చెందిన విధివంచిత కుటుంబానికి తమ జీతం నుంచి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించారు. రోజూ దినపత్రికలు చదవడంలో భాగంగా, విజయవాడ దినపత్రికలో వచ్చిన చిన్న వార్త ఆయన్ను కదిలించింది.

విజయవాడకు చెందిన చింతా కుమారి, శివప్రసాద్ లు ప్రేమించి మతాంతర వివాహం చేసుకున్నారు. ఎలక్ట్రిషియన్ గా భర్త సంపాదనతో హాయిగా సాగుతున్న వారి జీవితంలో కష్టాలు ప్రవేశించాయి. శివప్రసాద్ పిట్టగోడ మీద కూర్చుని ఉండగా, ఆ గోడ హఠాత్తుగా పడిపోవడం వల్ల ఆయన వెన్ను దెబ్బతింది. భర్త భారంతో పాటు, పిల్లల భారాన్ని మోస్తున్న ఆమె గురించి పత్రికలో వచ్చిన వార్తను చూసిన ఉపరాష్ట్రపతి వెంటనే వివరాలు కనుక్కోవలసిందిగా సహాయకులను ఆదేశించారు.వివరాలు తెలిసిన వెంటనే ముందుగా ఆయన జీతం నుంచి లక్షరూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. భర్తకు అమ్మలా మారి, పిల్లలకు ఆదరువుగా ఆమె నిలబడిన విధానం ప్రతి మహిళకూ స్ఫూర్తిదాయకమంటూ ఆయన అభినందించారు. ఎన్ని కష్టాలు ఎదురైనా కుంగిపోకుండా, కుమారిలా జీవితంలో నిలబడాలని ఆయన అభిప్రాయపడ్డారు. పత్రికలో వచ్చిన చిన్న వార్తకు స్పందించి తమకు వెంటనే లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించిన ఉపరాష్ట్రపతి ఔదార్యానికి చింతా కుమారి, శివప్రసాద్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

మహిళల కోసం ప్రత్యేక ప్రచారాన్ని నిర్వహిస్తున్నందుకు ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ

న్యూఢిల్లీ, మార్చి 10:అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వారానికి సంబంధించి, కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ , ఈఎస్ఐసీ రెండు కీలక విభాగాలు డీజీఎంఎస్తో పాటు మహిళలకు సంబంధించిన అన్ని క్లెయిమ్‌లను ప్రాసెస్ చేసే చర్యలతో సహా మహిళా-స్నేహపూర్వక కార్యక్రమాలను నిర్వహించాయి. మహిళలకు వన్-స్టాప్ సర్వీస్ డెలివరీ కోసం "మహిళా సాధికారత డెస్క్‌లు" మొట్టమొదటిసారిగా ఏర్పాటు చేయడం జరిగింది. ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ, ఈఎస్ఐసీ ఉ డీజీఎంఎస్ సంయుక్తంగా "మహిళా శ్రామికశక్తికి విలువ సాధికారత" అనే అంశంపై నిన్న ఇక్కడ ఒక కార్యక్రమాన్ని నిర్వహించాయి. దీనికి కేంద్ర కార్మిక ఉ ఉపాధి మంత్రి భూపేంద్ర యాదవ్, కార్మిక ఉ ఉపాధి శాఖ సహాయ మంత్రి రామేశ్వర్ తేలీ హాజరయ్యారు. సునీల్ బర్తవాల్, సెక్రటరీ, కార్మిక ఉ ఉపాధి మంత్రిత్వ శాఖ, నీలం షామీ రావు, సెంట్రల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్, ఎంఎస్ భాటియా, డీజీ ఈఎస్ఐసీ ఇతరులు కూడా పాలుపంచుకున్నారు.

ఈ సందర్భంగా భూపేంద్ర యాదవ్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజలకు కీలకమైన కార్మిక మంత్రిత్వ శాఖలోని రెండు కీలక విభాగాలైన ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ, ఈఎస్ఐసీ చేపట్టిన విశిష్ట కార్యక్రమాలను ప్రశంసించారు. "ఈపీఎఫ్ఓ నమ్మకానికి ప్రతీక అయితే, సేవల ద్వారా ఈఎస్ఐసీ ఎన్నో సేవలను అందిస్తున్నందుకు అభినందనలు" అని ఆయన అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ ఈఎస్ఐసీలోని అన్ని మహిళా క్లెయిమ్‌లను క్లియర్ చేయడాన్ని ఆయన ప్రశంసించారు. మహిళలకు పని ప్రదేశంలో సమానత్వాన్ని పెంపొందించడమే కాకుండా సరైన పనిని ఎంచుకునే స్వేచ్ఛను ఇస్తూ ఆరోగ్యాన్ని సురక్షితంగా ఉంచుకునేలా సమాన స్వేచ్ఛకు భారత ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. కార్మిక శాఖ కార్యదర్శి సునీల్ భర్త్వాల్ ప్రసంగిస్తూ, పని ప్రదేశాల్లో మహిళలు వారి జనాభా నిష్పత్తిలో భాగస్వామ్యమయ్యేలా చూడడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.

ఆజాదీ కా అమృత్ ఉత్సవ్‌లో భాగంగా, ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ 75 లక్షల ఈ?-నామినేషన్‌లను లక్ష్యంగా చేసుకుంది. ముఖ్యంగా మహిళా దినోత్సవం కోసం, మహిళా ఉద్యోగుల ఈ?-నామినేషన్‌లను దాఖలు చేసేలా ప్రచారాన్ని నిర్వహించింది. సభ్యత్వాల సంఖ్యను 92 లక్షలకు చేరుకోవడం ద్వారా ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ తన లక్ష్యాన్ని అధిగమించింది. వీరిలో 70 లక్షల మంది ఉద్యోగులు మహిళలను తమ నామినీలుగా ఎంచుకున్నారు, తద్వారా భార్యాభర్తలు, కుమార్తెలు, తల్లులకు అధికారం కల్పించారు. మహిళా సభ్యుల ఈ?-నామినేషన్‌లను పెంచడానికి ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ ఫీల్డ్ ఆఫీస్‌ల ద్వారా ప్రత్యేక శిబిరాలను నిర్వహించింది. కంపెనీలతో, సంస్థలతో చర్చించడానికి ప్రత్యేకంగా వారం రోజుల డ్రైవ్ కూడా నిర్వహించింది. 10415 సంస్థలు తమ మహిళా వర్క్‌ఫోర్స్ కోసం 100శాతం ఈ?-నామినేషన్‌లను అందజేశాయి. దేశంలోని అగ్రశ్రేణి 100 సంస్థల నుండి మొత్తం 7 లక్షల ఈ?-నామినేషన్‌లను మహిళా సభ్యులు దాఖలు చేశారు.

చెన్నై జోన్ గరిష్ట సంఖ్యలో క్లెయిమ్‌లను స్వీకరించి ప్రాసెస్ చేసింది. ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ కోయంబత్తూర్ రీజనల్ ఆఫీసు గరిష్టంగా క్లెయిమ్‌లను ప్రాసెస్ చేసింది. అటువంటి 7 లక్షల ఈ?-నామినేషన్లలో, తెలంగాణ జోన్ వాటా 44శాతం ఉంది. ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ తెలంగాణ జోన్‌కు చెందిన నిజామాబాద్, కార్యాలయం దాఖలు చేసిన మొత్తం ఈ?నామినేషన్‌లలో 39శాతం బీడీ యూనిట్ల నుంచి ఉన్నాయి. ఈ కార్యాలయాలకు ప్రత్యేక గుర్తింపు అవార్డు లభించింది. ఇది 5 మార్చి 2022 నాటికి అన్ని మహిళల క్లెయిమ్‌ల ప్రాసెసింగ్‌ను లక్ష్యంగా చేసుకుంది. మార్చితో ముగిసిన ఈ కార్యక్రమం వారం రోజుల కార్యక్రమంలో మొత్తం రూ. 638 కోట్ల విలువైన 144069 మహిళల క్లెయిమ్‌లను పరిష్కరించింది. గత సంవత్సరంలో ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ తన ఢిల్లీ ఆఫీసులలో ఒకదానిలో తన మహిళా చందాదారుల అన్ని క్లెయిమ్‌లను పరిష్కరించే పైలట్ కార్యక్రమాన్ని నిర్వహించింది. మహిళా దినోత్సవం 2022ని ప్రాధాన్య సేవల సాధికారత ప్రదర్శనగా ప్రతీకాత్మకంగా జరుపుకున్నారు.

నోయిడాలోని ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ చిన్న, మధ్య పెద్ద సంస్థల మూడు విభాగాలలో ఈ?-నామినేషన్లలో అగ్రగామిగా నిలిచింది. చిన్న వర్గం 100?-200 మధ్య స్థాపన చందాదారులు ఉంటారు. 201?-200 మధ్య సభ్యులు ఉండేవి మధ్యస్థ సంస్థలు. పెద్ద వాటిని 500 లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులుగా నిర్వచించారు. మ్యాన్‌పవర్ గ్రూప్ సర్వీసెస్ ప్రైవేట్ ఆఫ్ ఢిల్లీ లిమిటెడ్, ఎం/ఎస్ యూఫ్లెక్స్ ప్రైవేట్ అనే రెండు సంస్థలు భారీగా ఈ?నామినేషన్లను అందజేశాయి. నోయిడా దేశంలోని టాప్ 75 సంస్థలలో ఒకటిగా ఉంది, ఇది గరిష్ట సంఖ్యలో ఈ?-నామినేషన్‌లను దాఖలు చేసింది. మొత్తం 75 సంస్థల తరపున అవార్డులను అందుకుంది. ప్రత్యేక ప్రశంసలను పొందింది. ఈరోజు ఉద్యోగుల భవిష్యనిధి సంస్థతో అన్ని మహిళా వాటాదారుల పరస్పర చర్యలను అందించడానికి మొదటి మహిళా సాధికారత డెస్క్‌గా చెన్నై, బెంగళూరు, కోల్‌కతా, ఢిల్లీ ముంబైలలో మంత్రి వర్చువల్ "మహిళా సాధికారత డెస్క్‌లను" ప్రారంభించారు. ఈఎస్ఐసీ నుండి 03 మంది మహిళా కరోనా వారియర్స్ అయిన డాక్టర్ జయ శివ కుమార్ భలే, ఆంధ్రప్రదేశ్ నుంచి ఉమా గోపీనాథ్, మెడికల్ ఆఫీసర్ కేకే నాగర్, మీనాక్షిలకు కూడా మంత్రి గుర్తింపు అవార్డులను పంపిణీ చేశారు. భారతదేశంలో మొదటిసారిగా గనుల్లో పనిచేసిన 04 మంది మహిళా గని కార్మికులను సత్కరించారు. వీరిలో అరుణ నారాయణ్ సంకటాల, బిపాషా బిస్వాస్, భూగర్భ గనుల నుండి యోగేశ్వరి రాణేతో పాటు సంధ్యా రసకట్ల ఉన్నారు.

విశ్వకర్మ రాష్ట్రీయ పురస్కార్ వేడుకలలో ప్రకాశించిన సెయిల్ ఉద్యోగులు

న్యూఢిల్లీ, మార్చి 10:ఉత్తమ పనితీరు ప్రదర్శించినందుకు 2018 సంవత్సరానికి గాను ఇచ్చిన విశ్వకర్మ రాష్ట్రీయ పురస్కార్ (విఆర్‌పి) వేడుక సందర్భంగా స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎస్ఎఐఎల్ - సెయిల్) ఉద్యోగులు తమదైన ముద్ర వేసి ఆకట్టుకున్నారు. ప్రతిష్ఠాత్మక జాతీయ అవార్డులను మంగళవారంనాడు న్యూఢిల్లీలో కేంద్ర కార్మిక ఉ ఉపాధి, పర్యావరణం, అడవులు ఉ పర్యావరణ శాఖల మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికఉపాధి, పెట్రోలియం ఉ సహజవాయువుల శాఖల సహాయ మంత్రి శ్రీ రామేశ్వర్ తెలి కూడా పాల్గొన్నారు.

భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన విఆర్‌పి లక్ష్యం జాతీయ స్థాయిలో పారిశ్రామిక సంస్థల కార్మికుల కృషిని గుర్తించి, గౌరవించడం. మొత్తం 96 మంది అవార్డు పొందిన విజేతలలో,52మంది అవార్డీలు సెయిల్‌కు చెందిన వారు. అంటే, మొత్తం గెలుపొందిన వారిలో 54%నికి ప్రాతినిధ్యం వహించారు. 2018 సంవత్సరంలో అత్యుత్తమ పనితీరు ప్రదర్శించినందుకు విఆర్‌పిలోని వివిధ విభాగాలలో అందించే 28 అవార్డులలో సెయిల్ ఉద్యోగులు 11 గెలుచుకున్నారు. ఇది మొత్తం అవార్డులలో 39 శాతం.

వేరొక కార్యక్రమంలో, సెయిల్ చైర్మన్ శ్రీమతి సోమా మొండల్‌ను విఆర్‌పి గెలుచుకున్న ఉద్యోగులు సత్కరించారు. ఈ సందర్భంగా గెలుపొందిన వారిని అభినందిస్తూ, ఇంత పెద్ద సంఖ్యలో ప్రతిష్ఠాత్మక విశ్వకర్మ రాష్ట్రీయ పురస్కారాన్ని గెలుచుకోవడం అన్నది తమ ఉద్యోగుల నిబద్ధత, అంకిత భావానికి, అద్భుత పనితీరును పునరుద్ఘాటిస్తున్నాయని, శ్రీమతి మొండల్ నొక్కి చెప్పారు. ప్రతిభావంతులైన ఉద్యోగులు సెయిల్‌ను మరింత నూతన శిఖరాలకు తీసుకువెడతారని విశ్వసిస్తున్నాని ఆమె అన్నారు. తమ సంస్థ ఎప్పుడూ సంలగ్నతను, ఆవిష్కరణను, ఆసక్తిని ప్రోత్సహించే సంస్కృతిని కలిగి ఉందని ఆమె చెప్పారు. తమ మేధస్సును, ప్రతిభను ప్రదర్శించేందుకు సెయిల్ తన ఉద్యోగులకు ఎప్పుడూ స్వేచ్ఛను ఇచ్చిందని, అంతటి ప్రముఖ వేదికపై గుర్తింపు పొందడాన్ని హృదయపూర్వకంగా గుర్తిస్తున్నామన్నారు.

వాణిజ్యం మరియు పెట్టుబడులపై 5వ మంత్రివర్గ చర్చలు చేపట్టనున్న భారతదేశం, కెనడా

న్యూఢిల్లీ, మార్చి 10:కెనడా ప్రభుత్వానికి చెందిన అంతర్జాతీయ వాణిజ్యం, ఎగుమతుల ప్రమోషన్, చిన్న వ్యాపారం మరియు ఆర్థిక అభివృద్ధి మంత్రి గౌరవనీయులైన మేరీ ఎన్జీ ఈ నెల 10 ? 13 మధ్య న్యూఢిల్లీకి రానున్నారు. భారతదేశం ? కెనడాకు సంబంధించిన వాణిజ్యం మరియు పెట్టుబడుల పై మంత్రివర్గ సంభాషణ (ఓఆఎ) నిర్వహించడానికి ఆమె ఇక్కడకు విచ్చేస్తున్నారు.

ఈ సమావేశానికి జౌళి శాఖ మంత్రి, వాణిజ్యం మరియు పరిశ్రమల శాఖ మంత్రి మరియు వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజాపంపిణీ శాఖల మంత్రి శ్రీ పీయూష్ గోయల్ అధ్యక్షత వహిస్తారు. ఓఆఎ సమావేశంలో భారతదేశం-కెనడా సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (అఇఖం) సహా ద్వైపాక్షిక సంబంధాలు మరియు ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి వివిధ ద్వైపాక్షిక వాణిజ్యం మరియు పెట్టుబడి సమస్యలపై చర్చించనున్నారు.

కోవిడ్-19 మహమ్మారి ఫలితంగా పతనం తర్వాత 2021లో ద్వైపాక్షిక వాణిజ్యంలో బలమైన పునరుద్ధరణ కనిపించింది. వస్తువుల ద్వైపాక్షిక వాణిజ్యం జూవి 6.29 బిలియన్లకు చేరుకుంది. మునుపటి సంవత్సరంతో పోలిస్తే 12% వృద్ధి రేటును నమోదు చేసింది. వస్తువులు మరియు సేవలతో సహా మొత్తం ద్వైపాక్షిక వాణిజ్యం జూవి11 బిలియన్లను దాటింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ 2021-జనవరి 2022లో, కెనడాకు భారతీయ ఎగుమతులు సుమారు జూవి 3 బిలియన్లకు పెరిగాయి. గత ఏడాదితో పోలిస్తే దాదాపు 25% వృద్ధిని నమోదు చేసింది.

కెనడాకు ప్రధాన భారతదేశం నుంచి జరిగే ప్రధాన ఎగుమతుల్లో మందులు మరియు ఔషధ ఉత్పత్తులు, ఇనుము ఉ ఉక్కు ఉత్పత్తులు, సముద్ర ఉత్పత్తులు, పత్తి బట్టలు ఉ రెడీమేడ్ వస్త్రాలు (ఖీఓఉ) మరియు రసాయనాలు మొదలైనవి ఉన్నాయి, అయితే భారతదేశానికి కెనడియన్ ఎగుమతులలో పప్పులు, ఎరువులు, బొగ్గు మరియు ముడి పెట్రోలియం మొదలైనవి ఉన్నాయి.

పశ్చిమ బెంగాల్‌లో సామాజిక రక్షణ సేవలకు మద్దతుగా భారత్ మరియు ప్రపంచ బ్యాంకు వి125 మిలియన్ రుణంపై సంతకం చేశాయి

న్యూఢిల్లీ, మార్చి 10:పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో పేద మరియు బలహీన వర్గాలకు సామాజిక రక్షణ సేవలను పొందడంలో సహాయపడే ప్రయత్నాలకు మద్దతుగా భారత ప్రభుత్వం, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం మరియు ప్రపంచ బ్యాంకు వి125 మిలియన్ల ఐబీఆర్‌డీ రుణంపై సంతకం చేశాయి.

పశ్చిమ బెంగాల్ సామాజిక సహాయం, సంరక్షణ సేవలు మరియు ఉద్యోగాలను అందించే 400 కంటే ఎక్కువ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈ సేవలు చాలా వరకు జై బంగ్లా అనే ప్లాట్‌ఫారమ్ ద్వారా అందించబడతాయి. పశ్చిమ బెంగాల్ బిల్డింగ్ స్టేట్ కెపాబిలిటీ ఫర్ ఇన్‌క్లూజివ్ సోషల్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ రాష్ట్ర స్థాయిలో ఈ కార్యక్రమాలకు మద్దతు ఇస్తుంది. మహిళలు, గిరిజన మరియు షెడ్యూల్డ్ కులాల కుటుంబాలు మరియు వృద్ధులు, అలాగే రాష్ట్రంలోని తీర ప్రాంతంలో విపత్తు పీడిత కుటుంబాలపై ప్రత్యేక దృష్టి సారిస్తుంది.

ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఆర్థిక వ్యవహారాల శాఖ దీనిపై స్పందిస్తూ "కొవిడ్-19 మహమ్మారి సంక్షోభ సమయాల్లో సమ్మిళిత మరియు సమానమైన సామాజిక రక్షణను అందించడానికి అవాంతరాలు లేని వ్యవస్థలను కలిగి ఉండవలసిన అవసరాన్ని హైలైట్ చేసింది. ఈ ప్రాజెక్ట్ రాష్ట్రంలోని పేద మరియు బలహీన వర్గాలకు సామాజిక సహాయం మరియు లక్ష్య సేవలకు కవరేజీని విస్తరించడానికి మరియు యాక్సెస్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వ సామర్థ్యాలను పెంపొందించడంపై ఈ కార్యక్రమం దృష్టి సారిస్తుంది.

ఈ ఒప్పందంపై భారత ప్రభుత్వం తరపున ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆర్థిక వ్యవహారాల శాఖ అదనపు కార్యదర్శి శ్రీ రజత్ కుమార్ మిశ్రా; పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తరపున ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ సుదీప్ కుమార్ సిన్హా మరియు ప్రపంచ బ్యాంకు తరపున భారతదేశం యొక్క కంట్రీ డైరెక్టర్ శ్రీ జునైద్ అహ్మద్ సంతకం చేశారు.

పశ్చిమ బెంగాల్‌లోని చాలా పేద మరియు బలహీన కుటుంబాలకు ఆహారం మరియు వస్తువుల బదిలీలు చేరుతున్నప్పటికీ నగదు బదిలీల కవరేజీ బలహీనంగా ఉందని ఇటీవల సర్వే వెల్లడయింది. వృద్ధులు, వితంతువులు మరియు వికలాంగులకు సామాజిక పెన్షన్‌లకు ప్రాప్యత గజిబిజిగా ఉన్న దరఖాస్తు ప్రక్రియలు మరియు దరఖాస్తు మరియు అర్హత ధృవీకరణ కోసం స్వయంచాలక వ్యవస్థల కొరత కారణంగా బలహీనంగా ఉంది.

రాబోయే నాలుగు సంవత్సరాల్లో కవరేజీని విస్తరించడానికి మరియు సామాజిక సహాయానికి ప్రాప్యత మరియు ఏకీకృత సామాజిక రిజిస్ట్రీ ద్వారా పేద మరియు బలహీన వర్గాలకు నగదు బదిలీలను అందించడానికి రాష్ట్ర సామర్థ్యాన్ని బలోపేతం చేయడానికి ప్రాజెక్ట్ సహాయం చేస్తుంది.

పశ్చిమ బెంగాల్ మాన్యువల్ డేటా ఎంట్రీ, విభాగాల్లో అస్థిరమైన లబ్ధిదారుల డేటా మరియు డేటా నిల్వ మరియు డేటా మార్పిడి ప్రోటోకాల్‌ల లేకపోవడం వంటి సవాళ్లను ఎదుర్కొంటోంది. ఈ ప్రాజెక్ట్ రాష్ట్రం యొక్క ఏకీకృత డెలివరీ వ్యవస్థ, జై బంగ్లా ప్లాట్‌ఫారమ్‌ను డిజిటలైజ్ చేయడంలో సహాయం చేస్తుంది. ఇది భిన్నమైన సామాజిక సహాయ కార్యక్రమాలను ఏకీకృతం చేయడంలో మరియు బలహీన మరియు పేద కుటుంబాలకు సామాజిక పెన్షన్‌ల పంపిణీని వేగవంతం చేయడంలో సహాయపడుతుంది.

ఈ ప్రాజెక్ట్ సామాజిక సంరక్షణ సేవల కోసం టెలి-కన్సల్టేషన్ నెట్‌వర్క్‌ను రూపొందించడానికి మద్దతు ఇస్తుంది. పెద్దల సంరక్షణపై సలహాలు మరియు ఆరోగ్య సేవలు మరియు సౌకర్యాలకు సంబంధించిన లింక్‌లతో గృహాలకు సహాయం చేయగల కేడర్ మేనేజ్‌మెంట్ వర్కర్ల కేడర్‌తో అనుబంధించబడుతుంది. కార్మిక శక్తిలో మహిళల తక్కువ భాగస్వామ్యాన్ని పరిష్కరించడానికి ప్రభుత్వ జోక్యాల యొక్క సమన్వయం మరియు ప్రభావాన్ని మెరుగుపరచడానికి ఇది సంస్థాగత వేదికను కూడా సృష్టిస్తుంది.

కోర్టులో కేసులు వేయించి సంక్షేమ పథకాలను అడ్డుకుంటున్నారు: జగన్

అమరావతి, మార్చి 10: గవర్నర్‌ను టీడీపీ ఎమ్మెల్యేలు అవమానించారని సీఎం జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ వ్యవస్థలంటే చంద్రబాబుకు కడుపుమంటన్నారు. చంద్రబాబు తన ఎమ్మెల్యేలను పురమాయించి గవర్నర్‌పైకి పంపారని ఆరోపించారు. ఆయన కొడుకు దగ్గరుండి ఈ పనిచేయించారని మండిపడ్డారు. చంద్రబాబు ఏపీకి ఏం అభివృద్ధి చేశారో చెప్పాలి? అని డిమాండ్ చేశారు. చంద్రబాబు పేరు చెబితే గుర్తువచ్చే ఒక్క స్కీం ఉందా? అని ప్రశ్నించారు. కేవలం వెన్నుపోటు అనే స్కీం తప్ప మరేమీ లేదన్నారు. ఈ చర్చ చేయలేకే గవర్నర్ ప్రసంగ పత్రాన్ని చించేశారని చెప్పారు. చట్టసభలకు వ్యతిరేకంగా తీర్పు వస్తే చంద్రబాబు సంతోషపడతారని అన్నారు. కోర్టులో కేసులు వేయించి సంక్షేమ పథకాలను అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. అగ్రిగోల్డ్‌ను చంద్రబాబే దోచుకున్నారని ఆరోపించారు. కుల, మత, ప్రాంతాల మధ్య చంద్రబాబు చిచ్చుపెడుతున్నారన సీఎం వ్యాఖ్యానించారు. చంద్రబాబుకు కమ్యూనిస్టులు తానా తందానా అంటారని అన్నారు.

కరోనా కేసుల అప్ డేట్ - యాక్టీవ్ కేసులు 749

న్యూఢిల్లీ, మార్చి 10:కరోనా కేసులు తగ్గుతూ వస్తున్నాయి. కాగా గత నెల రోజుల కిందట పదివేల కేసులు నమోదయితే..ఇప్పుడు వంద కేసులలోపే నమోదు అవుతున్నాయి. తాజాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ విడుదల చేసిన హెల్త్ బులెటిన్ ప్రకారం? ఏపీ వ్యాప్తంగా గడిచిన 24 గంటలలో కొత్తగా 88 కరోనా కేసులు నమోదు అయ్యాయి. దీంతో ఆంధ్ర ప్రదేశ్ లో మొత్తం పాజిటివ్ కేసుల సంఖ్య 2318705 కి పెరిగింది. ఒక్క రోజు వ్యవధిలో ఒక్కరు కూడా చనిపోలేదు. కరోనా బారిన పడి మరణించిన వారి సంఖ్య 14, 729 కి చేరింది. ప్రస్తుతం రాష్ట్రంలో 749 యాక్టివ్ కరోనా కేసులు ఉన్నాయి. ఇక గడిచిన 24 గంటల్లో 97 మంది బాధితులు కరోనా మహమ్మారి నుంచి కోలుకున్నారు. ఇక ఇప్పటి దాకా కరోనా బారిన పడి డిశ్చార్జ్ అయిన వారి సంఖ్య 2303227 లక్షలకు చేరింది. ఇక నిన్న ఒక్క రోజే ఏపీలో 12,208 కరోనా నిర్ధారణ పరీక్షలు చేయగా ఇప్పటి దాకా 3,32,25,212 కరోనా పరీక్షలు చేసినట్టు వైద్య ఆరోగ్య శాఖ ప్రకటించింది.

వాహనాల దొంగల ముఠా అరెస్టు : సిపి నాగరాజు

నిజామాబాద్, మార్చి 10: నకిలీ స్టిక్కర్ లతో వాహనాలు దొంగతనాలకు పాల్పడ్డ ముఠాను పట్టుకున్నట్లు సిపి నాగరాజు తెలిపారు. నగరంలోని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపి నాగరాజు వివరాలు వెల్లడించారు. జిల్లాలో భారీ వాహనాలు టార్గెట్ చేసి మహారాష్ట్రకు చెందిన ఆజ్రత్ అలీఖాన్, నగరానికి చెందిన షేక్ సమద్ ఖాన్, హైదరాబాద్ కు చెందిన అబ్దుల్ లతీఫ్ ముగ్గురు బొలెరో, లారీ వాహనాలను దొంగతనం క

ఆడబిడ్డలను గౌరవించని సమాజం అభివృద్ధి చెందదు : మంత్రి నిరంజన్‌రెడ్డి

హైదరాబాద్, మార్చి 10: ఆడబిడ్డలను గౌరవించుకోలేని సమాజం ఉన్నతంగా ఎదగలేదు. భారతీయ సంస్కృతిలో మహిళలకు విశిష్ట స్థానం ఉందని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం శాసనసభలోని తన ఛాంబర్ లో మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, ప్రభుత్వ విప్ గొంగిడి సునిత, ఎమ్మెల్సీలు సురభి వాణీదేవి, కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యేలు సీతక్క, బానోతు హరిప్రియ, పద్మా దేవేందర్ రెడ్డి, రేఖా నాయక్‌ను సత్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ..మహిళలకు మన సమాజంలో ఇస్తున్న గౌరవం, స్వేచ్ఛ మరింత పెరగాలన్నారు. పాశ్చాత్య దేశాలతో పోలిస్తే మన దేశంలో ఆడబిడ్డలకు అంత గౌరవం లభించడం లేదన్నారు. ఈ పరిస్థితిలో మరింత మార్పు రావాలన్నారు. అలాగే వ్యవసాయరంగంలో మహిళల పాత్ర ఎంతో కీలకం అన్నారు. మహిళలు నాయకత్వం వహించే ఏ రంగమైనా ఖచ్చితంగా ఉన్నతస్థానంలో ఉంటుందన్నారు.

నెంబర్ ప్లేట్ ట్యాంపర్ చేస్తే భారీ ఫైన్.. జైలు శిక్ష కూడా ఉండొచ్చు తస్మాత్ జాగ్రత్త!

హైదరాబాద్, మార్చి 10:ట్రాఫిక్ రూల్స్ పట్టించుకోకుండా.. ఇష్టమున్నట్టు బండ్లను రోడ్లమీదికి తెస్తే పెద్ద మొత్తంలో ఫైన్‌తోపాటు జైలు శిక్ష ఎదుర్కోవాల్సి ఉంటుందని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. గురువారం ఖమ్మం జిల్లా కేంద్రంలో నెంబర్ ప్లేట్ టాంపరింగ్‌కు పాల్పడుతున్న వారిని పట్టుకుని ఫైన్ వేశారు. ఫైన్ నుంచి తప్పించుకునేందుకు.. సీసీ కెమెరాలకు, ట్రాఫిక్ పోలీసులకు చిక్కకుండా ఉండేదుకు కొంతమంది అతి తెలివి ప్రదర్శిస్తున్నారని, ఇట్లా చేయడం వల్ల మరిన్ని ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఖమ్మం ట్రాఫిక్ సీఐ అంజలి చెప్పారు. ఇవ్వాల (గురువారం) ఖమ్మం సిటీలోని పలు సెంటర్లలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.

ఖమ్మ సిటీలో ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించి ఇ- చలాన్ నుండి తప్పించుకొవలని కొంతమంది తప్పుడు రిజిస్ట్రేషన్ నెంబర్, నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న 30 వాహనాలకు ఫైన్ విధించినట్లు ట్రాఫిక్ సీఐ అంజలి తెలిపారు. స్పెషల్ డ్రైవ్ చేపట్టిన సందర్భంగా సీఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాల ఒరిజినల్ రిజిస్ట్రేషన్ నెంబర్ కు బదులు మార్పిడి చేసి తిరుగుతున్నవాటిని గుర్తించి ఈ-చలానాల ద్వారా/ఫైన్ విధించినట్లు తెలిపారు. ఇప్పటికే ఈ- చాలాన్లు పెండింగ్ లో ఉన్న వాహనాలపై దృష్టి సారించిన ట్రాఫిక్ పోలీసులు ఖమ్మం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సీసీ కెమెరాలలో అయా వాహనాలపై నిఘా పెట్టినట్లు తెలిపారు. ఉద్దేశపూర్వకంగా నెంబర్ ప్లేట్ మార్చడం, బైక్ నెంబర్ కనబడకుండా వంకరగా పెట్టడం లేదా కట్ చేయడం వంటి తప్పుడు పనులు చేస్తే సరికాదన్నారు. ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, భారీ జరిమానాతోపాటు జైలు శిక్ష కూడా అనుభవించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

బీజేపీ విజయంతో మాకు నష్టం లేదు : బీకేయూ నేత రాకేష్ తికాయత్

న్యూఢిల్లీ, మార్చి 10: ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం తనకు నష్టం కాబోదని రైతు నేత రాకేష్ తికాయత్ అన్నారు. బీజేపీ విజయం భారతీయ కిసాన్ యూనియన్‌కు నష్టం ఎంతమాత్రం కాదని స్పష్టం చేశారు. తాము రాజకీయ నేతలం కాదని, తాము మార్పును కోరేవారమని, సామాజిక కార్యకర్తలమని ఆయన పేర్కొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు తమకు లాభం కాదు..నష్టం కూడా కాదని వ్యాఖ్యానించారు. సాగు చట్టాలను వ్యతిరేకిస్తూ రైతులు చేపట్టిన సుదీర్ఘ పోరాటాన్ని మోదీ సర్కార్ విస్మరించడంతో పశ్చిమ యూపీలో కాషాయ పార్టీకి భంగపాటు తప్పదని గతంలో తికాయత్ వ్యాఖ్యానించారు. ఫిబ్రవరి-మార్చిలో జరిగే ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తుడిచిపెట్టుకుపోతుందని ఆయన అంచనా వేశారు.పశ్చిమ యూపీ సహా రాష్ట్రవ్యాప్తంగా రైతాంగ ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో కాషాయ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగులుతుందని బీకేయూ సహా పలు రైతు సంఘాల నేతలు, పరిశీలకులు భావించారు. ఇక యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో 403 స్థానాలకు గాను బీజేపీ 269 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, ఎస్‌పీ 129 స్థానాల్లో, బీఎస్‌పీ 1 స్థానంలో కాంగ్రెస్ 2 స్థానాల్లో ఇతరులు 2 స్థానాల్లో ముందంజలో ఉన్నాయి.పంజాబ్‌లో ఆప్ ఘనవిజయం సాధించగా, మణిపూర్, గోవా, ఉత్తరాఖండ్‌లో బీజేపీ అధికారం నిలుపుకుంది.

ఆహ్వానం

సలీమ కవిత్వం
జవాబు కావాలి
పుస్తకావిష్కరణ

16.03.2022, బుధవారం, సా॥ 5 గంటలకు,
షాయిబ్‌హాల్, సుందరయ్య విజ్ఞాన కేంద్రం, హైదరాబాద్.

ముఖ్య అతిథి
జూలూరి గౌరిశంకర్, చైర్మన్, తెలంగాణ సాహిత్య అకాడమి
ఆవిష్కర్త
ఎస్.కె. మస్తాన్‌బి, విద్యా రంగారెడ్డి జిల్లా
అతిథులు
శిలాలోలిత, ప్రముఖ కవి
గుడిపాటి, ప్రముఖ కవి, విమర్శకులు
కె. ఆనందాచారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ సాహితి
అయినంపూడి శ్రీలక్ష్మి, డిప్యూటి డైరెక్టర్, తెలుగు యూనివర్సిటీ
మెర్సీ మార్గరెట్, కేంద్ర సాహిత్య అకాడమీ యువపురస్కార గ్రహీత
మానస ఎండ్లూరి, కేంద్ర సాహిత్య అకాడమీ యువపురస్కార గ్రహీత
జరీనా బేగం, ప్రముఖ కవి
పుస్తక పరిచయం
ఎం. విప్లవ్ కుమార్, రచయిత
అధ్యక్షత
నస్రీన్ ఖాన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, తెలంగాణ సాహితి

ఆహ్వానం
జి.నరేష్

వందన సమర్పణ
సయ్యద్ ముజాహిద్

తెలంగాణ సాహితి

కొన్ని ఖనిజాలకు సంబంధించి రాయల్టీ రేటును సవరించేందుకు అవకాశం

న్యూఢిల్లీ, మార్చి 10:కొన్ని ఖనిజాలకు సంబంధించి రాయల్టీ రేటును సవరించేందుకు అవకాశం కల్పించే విధంగా గనులు మరియు ఖనిజాల (అభివృద్ధి మరియు నియంత్రణ) చట్టం, 1957 రెండో షెడ్యూల్కు సవరణలు చేయాలన్న ఖనిజ మంత్రిత్వ శాఖ ప్రతిపాదనకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన ఈ రోజు జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపింది. గ్లాకోనైట్, పొటాష్, ఎమరాల్డ్, ప్లాటినం గ్రూప్ ఆఫ్ మెటల్స్ (పిజిఎం), అండలూసైట్, సిల్లిమనైట్ మరియు మాలిబ్డినంలకు సంబంధించి రాయల్టీ రేటును సవరించాలని ప్రతిపాదించారు.

మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం వల్ల గ్లాకోనైట్, పొటాష్, ఎమరాల్డ్, ప్లాటినం గ్రూప్ ఆఫ్ మెటల్స్ (ఖఉఓ), అండలూసైట్, సిల్లిమనైట్ మరియు మాలిబ్డినం గనులను వెళ్ళాం వేసేందుకు వీలవుతుంది. దీనివల్ల ఈ ఖనిజాల దిగుమతులు తగ్గుతాయి. దిగుమతులు తగ్గడంతో పాటు ఖనిజ రంగంతో పాటు ఉత్పత్తి రంగంలో ఉపాధి అవకాశాలు పెరిగి సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుంది. ఖనిజ రూపంలో లభించే అండలూసైట్, సిల్లిమనైట్ మరియు కైనైట్‌లకు రాయల్టీ రేటు అదే స్థాయిలో ఉంచబడుతుంది.

మంత్రివర్గం తెలిపిన ఆమోదం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ సమగ్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే ఖనిజాల దిగుమతులు గణనీయంగా తగ్గుతాయి. దిగుమతులు తగ్గితే విలువైన విదేశీ మారక ద్రవ్యం ఆదా అవుతుంది. ఖనిజాల స్థానిక ఉత్పత్తి పెరగడం వల్ల వీటి అవసరాల కోసం విదేశాలపై ఎక్కువగా ఆధారపడాల్సి ఉండదు. దేశంలోనే తొలిసారిగా గ్లాకోనైట్, పొటాష్, ఎమరాల్డ్, ప్లాటినం గ్రూప్ ఆఫ్ మెటల్స్, అండలూసైట్ మరియు మాలిబ్డినమ్‌లకు సంబంధించి మినరల్ బ్లాక్‌లను వేలం వేసేందుకు మంత్రివర్గ నిర్ణయం దోహదపడుతుంది.

పారదర్శకంగా, వివక్షకు తావులేకుండా దేశ ఖనిజ సంపదను వేలం పద్ధతిలో కొన్ని మినహాయింపులతో కేటాయించేందుకు వీలు కల్పించే విధంగా 2015లో చట్టానికి సవరణలు చేయడంతో దేశంలో నూతన అధ్యాయం ప్రారంభమయింది. 2015లో ప్రారంభమైన వేలం విధానం పరిపక్వత సాధించింది. ఖనిజ రంగానికి మరింత అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో 2021లో చట్టంలో మరికొన్ని సవరణలు చేయడం జరిగింది. సంస్కరణల అమలులో భాగంగా ఖనిజ బ్లాకుల వేలం, ఉత్పత్తిని పెంచడం, దేశంలో వ్యాపార సౌలభ్యాన్ని మెరుగుపరచడం లాంటి చర్యలను అమలు చేసిన ప్రభుత్వం స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో ఖనిజ రంగం కీలక పాత్ర పోషించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇచ్చిన ఆత్మ నిర్భర్ భారత్ సాధన పిలుపును స్ఫూర్తిగా తీసుకున్న గనుల శాఖ దేశంలో ఖనిజ నిక్షేపాలను వెలికి తీసేందుకు కృషి ప్రారంభించింది. దీనితో వేలం వేసేందుకు మరిన్ని గనులు అందుబాటులోకి వచ్చాయి. ఇనుప ఖనిజం, బాక్సైట్, సున్నపురాయి వంటి సాంప్రదాయ ఖనిజాల కోసం మాత్రమే కాకుండా, దిగుమతి చేసుకుంటున్న ఖనిజాలు, ఎరువుల ఖనిజాలు, క్లిష్టమైన ఖనిజాలు మరియు ఖనిజాలను వెలికి తీసేందుకు అన్వేషణ కార్యకలాపాలు పెరిగాయి.

గత 4-5 సంవత్సరాలలో, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా మరియు మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ వంటి కేంద్ర సంస్థలు అన్వేషణ సాగించి ఇంతవరకు వెలికి తీయని గనులను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదికలు సమర్పించాయి. దేశ అవసరాల కోసం ఇంతవరకు గ్లాకోనైట్, పొటాష్, ఎమరాల్డ్, ప్లాటినం గ్రూప్ ఆఫ్ మెటల్స్, అండలూసైట్ మరియు మాలిబ్డినమ్‌లను పూర్తిగా విదేశాల నుంచి దిగుమతి చేసుకోవడం జరుగుతోంది. ఖనిజ రంగంలో స్వావలంబన సాధించేందుకు అవకాశం కల్పించే విధంగా గ్లాకోనైట్, పొటాష్, ఎమరాల్డ్, ప్లాటినం గ్రూప్ ఆఫ్ మెటల్స్, అండలూసైట్ మరియు మాలిబ్డినమ్ గనులను వేలం వేసేందుకు అంగీకరించాయి. అయితే, గ్లాకోనైట్, పొటాష్, ఎమరాల్డ్, ప్లాటినం గ్రూప్ ఆఫ్ మెటల్స్, అండలూసైట్ మరియు మాలిబ్డినమ్‌లకు రాయల్టీ రేటును విడిగా నిర్ణయించక పోవడంతో వీటిని వెలికి తీసేందుకు అవసరమైన సహకారం అందలేదు.

దీనిని గుర్తించిన గనుల శాఖ వేలం లో ఎక్కువ మంది పాల్గొనేలా చూసేందుకు సహేతుకమైన రాయల్టీ రేట్లు ప్రతిపాదించింది. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం వీటికి ఆమోదం తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వాలు, వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలు/ విభాగాలతో విస్తృతంగా చర్చలు జరిపిన తరువాత ఈ రేట్లు ఖరారు చేయడం జరిగింది. ఈ ఖనిజాలకు సంబంధించి బ్లాకులను వేలం వేసేందుకు అవసరమైన సరాసరి అమ్మకం ధరను నిర్ణయించేందుకు గనుల శాఖ అవసరమైన సహకారం అందిస్తుంది.

రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో దేశంలో 145 మినరల్ బ్లాక్‌లు విజయవంతంగా వేలం వేయబడ్డాయి. 2021 సంవత్సరంలో చట్టానికి చేసిన సవరణల ద్వారా అమల్లోకి వచ్చిన సంస్కరణలు ఆశించిన ఫలితాలను ఇవ్వడం తో 2021-22 ఆర్థిక సంవత్సరంలో 146 బ్లాకులకు పైగా వేలానికి ఉంచబడ్డాయి. వీటిలో 34 బ్లాకుల వేలం ప్రక్రియ ఈ ఆర్థిక సంవత్సరంలో విజయవంతంగా పూర్తయింది. గ్లాకోనైట్/ పొటాష్, ఎమరాల్డ్, ప్లాటినం గ్రూప్ ఆఫ్ మెటల్స్ , అండలూసైట్ మరియు మాలిబ్డినం వంటి ఖనిజాల కోసం రాయల్టీని నిర్ణయించి సరాసరి అమ్మకం ధరలు ఖరారు చేయడం వల్ల వేలం కోసం వచ్చే బ్లాక్‌ల సంఖ్యను పెంచుతుంది.

గ్లాకోనైట్ మరియు పొటాష్ వంటి ఖనిజాలను వ్యవసాయంలో ఎరువుగా ఉపయోగిస్తారు. వివిధ పరిశ్రమలు మరియు వినూత్న అవసరాల కోసం ఉపయోగించే ప్లాటినం గ్రూప్ ఆఫ్ మెటల్స్ అధిక విలువ కలిగిన మెటల్. అండలూసైట్, మాలిబ్డినం వంటి ఖనిజాలు పారిశ్రామిక అవసరాలకు ఉపయోగించే ముఖ్యమైన ఖనిజాలు.

దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని దేశంలో ఈ ఖనిజాల ఉత్పత్తిని ప్రోత్సహించడం వల్ల పొటాష్ ఎరువులు మరియు ఇతర ఖనిజాల దిగుమతులను తగ్గించడానికి వీలవుతుంది. గనుల మంత్రిత్వ శాఖ తీసుకున్న ఈ చర్య మైనింగ్ రంగంలో ఉపాధి అవకాశాలను కూడా పెంచుతుందని భావిస్తున్నారు. అనుబంధ పరిశ్రమలు మరియు వ్యవసాయానికి అవసరమైన ఖనిజాల లభ్యతను కూడా ప్రభుత్వ చర్య మెరుగు పరుస్తుంది.

రఫ్ డైమండ్ వేలంలో మెరిసిన ఎన్ఎండిసి

న్యూఢిల్లీ, మార్చి 10:ఉక్కు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశంలోనే అతిపెద్ద ఇనుప ఖనిజం ఉత్పత్తిదారు అయిన నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్ఎండిసి) మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని పన్నా డైమండ్ గనులలో ఉత్పత్తి చేయబడిన రఫ్ వజ్రాల అమ్మకం కోసం ఈ-వేలం నిర్వహించింది. ఈ-వేలానికి సూరత్, ముంబై మరియు పన్నా వజ్రాల వ్యాపారుల నుండి అద్భుతమైన స్పందన లభించింది. డిసెంబర్ 20 కి ముందు ఉత్పత్తి చేయబడిన సుమారు 8337 క్యారెట్ల రఫ్ డైమండ్‌లు వేలంలో అందించబడ్డాయి మరియు దాదాపు 100%నికి విజయవంతమైన బిడ్‌లు వచ్చాయి.

మజ్‌గవాన్‌లోని ఎన్ఎండిసికి చెందిన డైమండ్ మైనింగ్ ప్రాజెక్ట్ - పన్నా దేశంలోనే మెకనైజ్డ్ డైమండ్ మైనింగ్ ప్రాజెక్ట్. ఈ ప్రాజెక్ట్ భారీ మీడియా సెపరేషన్ యూనిట్, డైమండ్ సెపరేషన్ కోసం ఎక్స్-రే సార్టర్ మరియు టైలింగ్స్ కోసం అవసరమైన వ్యవస్థతో పాటు ప్రాసెసింగ్ ప్లాంట్ సౌకర్యాలను కలిగి ఉంది.

ఎన్ఎండిసి సిఎండి శ్రీ సుమిత్ దేబ్ మాట్లాడుతూ "ఎన్ఎండిసీ ఆరు దశాబ్దాలకు పైగా మైనింగ్ రంగంలో ఉంది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం మరియు అసమానమైన అనుభవంతో, కంపెనీ పర్యావరణ భద్రత మరియు దేశం కోసం మెరుగైన ఉత్పత్తి సామర్థ్యంతో గనుల చుట్టూ ఉన్న ప్రజల రక్షణను సమతుల్యం చేసే సంస్థగా మారింది. మేము ఇటీవల సూరత్‌లో నిర్వహించిన వజ్రాల వేలంలో అద్భుతమైన స్పందనను పొందాము, ఇక్కడ ఆఫర్ చేసిన పరిమాణంలో దాదాపు 100% వజ్రాల వ్యాపారుల నుండి బిడ్‌లను స్వీకరించింది. ఎన్ఎండీసీకి మధ్యప్రదేశ్‌లోని పన్నా వద్ద వజ్రాల గని కలిగి ఉంది. ఇది మన దేశానికి సంబంధించిన మొత్తం వజ్రాల వనరులో 90% వాటాను కలిగి ఉన్న భారతదేశంలోని ఏకైక రాష్ట్రం. సంవత్సరానికి 84,000 క్యారెట్ల ఉత్పత్తి సామర్థ్యంతో రాష్ట్రంలో ఎన్ఎండిసి ఉనికిని కలిగి ఉండటం దేశ వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ పట్ల దాని నిబద్ధతను తెలియజేస్తుంది" అని చెప్పారు.

మరోసారి ఉదారతను చాటుకున్న కన్నయ్య..

-క్యాన్సర్ బాధితుల సహాయార్థం మటన్ షాపు ద్వారా విరాళాల సేకరణ..
-క్రికెటర్ యువరాజ్ సింగ్ ట్రస్ట్ కు సేకరించిన విరాళాలు అందజేత

కరీంనగర్ , మార్చి 10: (నేటినిజం ప్రతినిధి):నగరంలోని ఆదర్శ్ నగర్ బోర్డు చౌరస్తా ఎదుట గల కన్నయ్య మటన్ షాపు యజమాని మరోసారి తన ఉదార, దయార్థ స్వభావాన్ని చాటుకున్నాడు. క్యాన్సర్ బాధితుల సహాయార్థం వారి వైద్య చికిత్స ఖర్చుల కోసం తనకు తోచిన విధంగా సాయం అందించేందుకు కన్నయ్య ముందుకొచ్చాడు. బహిరంగ మార్కెట్లో కిలో మటన్ 740 రూపాయలకు అమ్ముతుండగా కన్నయ్య మాత్రం తనవద్దకు వచ్చే కస్టమర్లకు రూ. 700 మాత్రమే ఇస్తున్నాడు. మటన్ విక్రయించిన సందర్భంగా ప్రతి కిలోకు రూ. 50 ను క్యాన్సర్ బాధితుల సహాయార్థం డబ్బాలో వేస్తున్నాడు. 2020 లాక్డౌన్ లో ప్రముఖ సినీ నటుడు సోనూసూద్ ట్రస్ట్ కు కోవిడ్ బాధితులకు సహాయార్థం.. లాక్డౌన్ లో పేదలకు ఆపన్న హస్తం అందించడానికి, వారికి అండగా నిలిచేందుకు తనవంతు ప్రయత్నంగా తన మటన్ షాపు ద్వారా వచ్చిన ఆదాయం నుండి విరాళాలను అందించి ఔదార్యాన్ని చాటాడు. ప్రతి పంద మంది లో ఒకరు ప్రస్తుతం క్యాన్సర్ బారిన పడుతుండటంతో చికిత్స ఖరీదైనదిగ ఉండటంతో చికిత్స కోసం బాధితులకు అండగా ఉండాలనే సంకల్పంతో ఈ చిన్నపాటి ప్రయత్నం చేస్తున్నానని, తనకు తోచిన రీతిలో ఈసేవా కార్యంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కన్నయ్య పిలుపునిచ్చాడు. టీమిండియా మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ స్థాపించిన యువీకేఎన్ ట్రస్ట్ కు సేకరించిన విరాళాలను అందజేస్తానని పేర్కొన్నాడు.

శాతావాహనలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా ప్రపంచ కిడ్ని దినోత్సవ వేడుకలు

కరీంనగర్ , మార్చి 10: (నేటినిజం ప్రతినిధి): స్థానిక వావిలాలవల్లిలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయం లో శాతవాహన లయన్స్ క్లబ్ సభ్యులతో కలిసి నిర్వహింపబడిన ప్రపంచ కిడ్ని దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా శాతవాహన లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ నరేందర్‌రెడ్డి హాజరైమాట్లాడారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు ప్రపంచంలో అందరికి ఆరోగ్యం చాలా అమూల్యమై నదని మరియు వెలకట్టల నిదని తెలుపుతూ ప్రతిఒక్కరు పౌష్టికరమైన ఆహారాన్ని తగిన మొతాదులో తీసుకొని శరీరాన్ని పటిష్ఠంగా ఉంచుకోవాలని తద్వారా పనులన్నింటిని సులభంగా పూర్తి చేయగల్గుతామని అభిప్రాయపడ్డారు . నేడు ప్రపంచంలో చాలా మంది అనారోగ్య సమస్యల భారిన పడుతున్నారని తద్వారా వారు జీవనాధారాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రతిఒక్కరు సంపూర్ణమైన ఆరోగ్యంతో ఉండాలని వారు సూచించారు . నేడు ప్రపంచ కిడ్ని దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థుకు కిడ్నీల సంరక్షణ పట్ల పలు సూచనలను మరియు సంరక్షించే విధానాలను దృశ్యమాలికల ద్వారా వివరించడం జరిగినదని మరియు వైద్యుల సలహాలతో విద్యార్థుల సందేహాలను నిర్వర్తి చేయడం జరిగినదని వారు చెప్పారు . మరొక ముఖ్య అతిథి నెఫ్రాలజిస్ట్ డా . పెద్ది సందీప్ మాట్లాడుతూ నేడు ప్రపంచంలో చాలా మంది కిడ్నీ సమస్యలు ఎదురుకుంటున్నారని అందుకు అవగాహన రాహిత్యమే ప్రధాన కారణమని విచారణ వ్యక్తం చేస్తూ ప్రతిఒక్కరు ఆందోళనకు గురికాకుండా భయభ్రాంతులను పక్కనపెట్టి అనారోగ్య సమస్యలను జయించి ఉత్తమంగా జీవిం చాలని చెప్పారు . నేడు ప్రపంచ కిడ్ని దినోత్సవ సందర్భంగా ప్రతిఒక్కరు ఒక మాటను తయారుచేయాలని అది కనీసం 6 నుండి 8 గ్లాసుల నీరు త్రాగుతామని మరియు పోషకరమైన ఆహారాన్ని తీసుకు ంటామని , దేశ అభివృద్ధికై సహకరిస్తామని ప్రతిజ్ఞ చేయించారు . కిడ్ని సమస్య తెలుసు కున్న వెంటనే , నిర్ధారించిన సమయాన్ని నిర్ణం తీసుకోవాలని మరియు వాయిదా వేయకూడదని సలహా ఇచ్చారు . మూత్ర పిండాల సమస్యలతో చాలా మంది తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అందుకు గాను ప్రతిఒక్కరు గరిష్ఠంగా నీటిని తాగాలని మరియు మాంస ఆహారాన్ని స్వీకరించ కూడదని సూచించారు . నేడు చాలా మంది వారి సమయాన్ని కేటాయించడమే కాకుండా మరియు డబ్బును చాలా వృదా చేస్తున్నారని విచారం వ్యక్తం చేశారు . విద్యార్థులకు ప్రాథమిక దశనుండే కిడ్నీల గూర్చి మరియు వాటి సంరక్షణ విధానాలను ప్రారంభం నుండే తెలియపర్చడంతో పాటు అమలుపర్చే విధంగా ప్రోత్సాహకాలను అందించాలని వారు కోరారు . విద్యార్థులకు అమూల్యమైన సందేశాన్నిచ్చినందుకు వారు వైద్యులను సన్మానించారు . వేడుకలలో భాగంగా విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు మరియు సందేహాలను నివృత్తి చేశారు . ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిదులు , పాఠశాల ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయ భృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగాల ప్రకటన ఎన్నికల స్టంట్: కోమటిరెడ్డి

హైదరాబాద్, మార్చి 10:ఉద్యోగ ఖాళీల భర్తీపై అసెంబ్లీలో సీఎం కేసీఆర్ చేసిన ప్రకటన కేవలం ఎన్నికల స్టంట్ మాత్రమేనని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విమర్శించారు.

గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నిరుద్యోగ యువతను ఆకర్షించేందుకు అసెంబ్లీలో కేసీఆర్ చెప్పిన కపట మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. నిరుద్యోగులపై కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే మేనిఫెస్టోలో చెప్పినట్లుగా ఇస్తానన్న నిరుద్యోగ భృతి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. రెండోసారి అధికారంలోకి వచ్చి మూడేళ్లు దాటుతున్నా ఉద్యోగ నోటిఫికేషన్ ఎందుకు వేయలేదో చెప్పాలని ప్రశ్నించారు. హఠాత్తుగా నిరుద్యోగులపై ప్రేమ చూపించడం వెనుక ముందస్తు ఎన్నికల యోచనే కారణమన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకత అంతకంతకూ పెరుగుతున్నట్లు తను చేయించిన సర్వేలో స్పష్టమైనందునే దిద్దుబాటు చర్యల్లో భాగంగానే కొత్త నాటకాలకు సీఎం తెరలేపుతున్నాడని కోమటిరెడ్డి వెంకటరెడ్డి తప్పుబట్టారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన డిప్యూటీ మేయర్

హైదరాబాద్, మార్చి 10: అనారోగ్యం బారిన పడి వైద్యం చేయించుకోలేని వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మేలు చేస్తోందని నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద మనసుతో రాష్ట్ర ప్రజలకు నేనున్నానని భరోసా కల్పి స్తూ వారికి వైద్యపరంగా ఎటువంటి ఇబ్బందులు రాకుండా సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తున్నారని గుర్తు చేశారు.తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో బాధితుడు మహ్మద్ మజీద్‌కు సీఎంఆర్ఎఫ్ చెక్కును మోతె శ్రీలత శోభన్‌రెడ్డి అందజేశారు.

ఉత్తరాఖండ్‌లో బీజేపీ విజయానికి కాంగ్రెస్ పార్టీనే కారణం: ప్రేమేందర్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 10: ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల ఫలితాలు విడుదలవుతున్న నేపథ్యంలో హైదరాబాద్ బీజేపీ కార్యాలయంలో బీజేపీ నేతలు సంబురాలు చేసుకుంటున్నారు. యూపీ, మణిపూర్, గోవా, ఉత్తరాఖండ్‌లో బీజేపీ ముందంజలో కొనసాగుతోంది. మిగిలిన పార్టీలు ఏ మాత్రం కూడా బీజేపీకి పోటీ నివ్వలేకపోయాయి. యూపీ, మణిపూర్‌లో మేజిక్ ఫిగర్‌ను దాటి బీజేపీ విజయం దిశగా దూసుకుపోతోంది. దీంతో దేశవ్యాప్తంగా బీజేపీ నేతలు సంబురాలు చేసుకుంటున్నారు.

ఇటు హైదరాబాద్‌లో కూడా సంబురాలు అంబరాన్నంటాయి. రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో బీజేపీ నేతలు బాణా సంచా పేల్చి స్వీట్స్ పంచుకుని సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ నేత ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉత్తరాఖండ్‌లో బీజేపీ విజయానికి కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న కుమ్ములాటలే కారణమని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కూడా బీజేపీ సత్తా చాటుతుందని ధీమా వ్యక్తం చేశారు.

1.1 బిలియన్ డాలర్ల వార్షిక రుణ మంజూరు రేటుకు చేరుకున్న పైసాబాజార్, 668కి పైగా పట్టణాలలో రుణ సేవలు లభ్యం

హైదరాబాద్, మార్చి 10: పైసాబజార్.కామ్, వినియోగదారు రుణాల కోసం ఇండియాలో అతి పెద్ద× డిజిటల్ మార్కెట్‌ప్లేస్, వార్షిక రుణ మంజూరు రేటు 1.1 బిలియన్ యూఎస్ డాలర్ల (క్రెడిట్ కార్డుల జారీ మినహాయించి) కు చేరుకుందని ప్రకటించింది. డిసెంబర్ 2021లో, ఈ ఫిన్‌టెక్ రూ. 695 కోట్ల రుణాలను మంజూరు చేసింది, ఇందులో వ్యక్తిగత రుణాలు మరియు వ్యాపార రుణాల వంటి అన్-సెక్యూర్డ్ రుణాలు, అలాగే హోమ్ లోన్స్, లోన్ ఎగైనెస్ట్ ప్రాపర్టీ వంటి సెక్యూర్డ్ రుణాలు ఉన